RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 178 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com
శనివారం 29, అక్టోబర్ 2022



కీలక దశకు మునుగోడు ఎన్నిక ప్రచారం 5లో




ప్రధాని మోడీ సమర్థుడైన నేత - రష్యా అధ్యక్షుడు పుతిన్ 4లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## ఉగ్రవాదుల ఏరివేతకు పటిష్ట చర్యలు

**జమ్ముకశ్మీర్‌లో ఆర్మీ డాగ్స్‌కు శిక్షణ**



**శ్రీనగర్,అక్టోబర్28(ప్రజామంటలు):** జమ్ముకశ్మీర్‌లో ఆర్మీ డాగ్స్‌కు శిక్షణ అందిస్తున్నారు. బుద్గామ్ లో ఈ ట్రైనింగ్ సాగుతోంది. ఈ ట్రైనింగ్ లో టెర్రరిస్టులను గుర్తించి వారిని పట్టుకునేందుకు ఆర్మీ డాగ్ లకు అధికారులు ట్రైనింగ్ ఇస్తున్నారు. దాంతో పాటు టెర్రరిస్టుల వాహనాలు, టెర్రరిస్టులను, ఆయుధాలను గుర్తించేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ఉగ్రమూకను గుర్తించి వారిపై దాడి చేసేలా శిక్షణ ఇస్తున్నారు. ఉగ్రవాదులతో పోరాడటంలో ఆర్మీ డాగ్స్ మిగతా... 2లో

## బిజెపి మహిళలపై డిఎంకె నేత నోటిదురుసు

**పెద్ద ఐటమ్స్ అంటూ సాదిక్ వ్యాఖ్యలు**

**తప్పు సరిదిద్దుకునే క్రమంలో క్షమాపణలు చెప్పిన కనిమొళి**



**చెన్నై,అక్టోబర్28(ప్రజామంటలు):** మహిళలపై డిఎంకె నేత సాదిక్ వివాదస్పదమైన వ్యాఖ్యలు చేశారు. మహిళా నేతలపై నోరు పారేసుకున్నారు. దీంతో కలకలం రేగింది. ఈ క్రమంలో రంగంలోకి దిగిన ఎంపి కనిమొళి బహిరంగ క్షమాపణలు చెప్పారు. తమిళనాడు బిజెపిలోని ఖుష్బూ, నమిత, గౌతమి, గాయత్రీ రఘురామన్‌లు ఐటమ్స్ అంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. వీరిలో ఖుష్బూ పెద్ద ఐటమ్ అని అన్నారు. అమిత్ షా తలమీద వెంట్రుకైనా మొలుస్తేందేమో కానీ.. ఎంతమందిని చేర్చినా తమిళనాడులో మిగతా... 5లో

## ఎలన్‌మస్క్ చేతికి ట్విట్టర్

**సిఇవో పరాగ్ అగర్వాల్ తొలగింపు**



**న్యూఢిల్లీ,అక్టోబర్28(ప్రజామంటలు):** సామాజిక మాధ్యమ వేదిక ట్విటర్ యాజమాన్య బాధ్యతలను ఎలన్ మస్క్ గురువారం చేపట్టారు. ఈ కంపెనీని తాను కొనేటపుడు తనను తప్పుదోవ పట్టించారని ఆయన ఆరోపించినవారిని ఆయన తొలగించారు. సీఈఓ పరాగ్ అగర్వాల్, లీగల్, పాలసీ అండ్ ట్రస్ట్ విభాగం అధిపతి విజయ గద్దె, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ నెడ్ సెగల్, జనరల్ కౌన్సెల్ సియాన్ ఎజడెట్‌లను తొలగించారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని ట్విటర్ ప్రధాన కార్యాలయం నుంచి పరాగ్ అగర్వాల్, సెగల్, ఎజడెట్‌ల వెంట ఇద్దరు వ్యక్తులు వెళ్ళి బయటకు పంపినట్లు తెలుస్తోంది. ట్విటర్‌ను ఎలన్ మస్క్ 44 బిలియన్ డాలర్లకు మిగతా... 2లో

# ఆధారాలు ఏవీ..?

### డబ్బులు ఇవ్వజూపినట్లుగా ఆధారాలు ఏవీ

### ఎమ్మెల్యేల కొనుగోళ్ల వ్యవహారంపై ఎసిబి కోర్టు ప్రశ్న

### 41 సీఆర్పీసీ కింద నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు రెడీ

**హైదరాబాద్,అక్టోబర్28(ప్రజామంటలు):** అధికార పార్టీ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ముగ్గురు నిందితులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ముగ్గురు నిందితులకు 41 సీఆర్పీసీ కింద తాఖీదు లిచ్చారు. 24 గంటల్లోగా పోలీస్ స్టేషన్‌లో హాజరవ్వాలని అందులో పేర్కొన్నారు. నిందితులు ముగ్గురిని మొయినాబాద్ పోలీస్ స్టేషన్ విచారించే అవకాశం ఉన్నది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ముగ్గురు నిందితుల అరెస్టును ఏసీబీ కోర్టు తిరస్కరించడంపై సైబరాబాద్ పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. ముగ్గురు నిందితులను తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ హౌస్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ పిటిషన్‌పై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం విచారించనుంది. ఈ క్రమంలో మొయినాబాద్ ఫాంహౌజ్ కేసులో నిందితులకు 41 సీఆర్పీసీ నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు రెడీ అయ్యారు. ప్రొసిజర్ ప్రకారం అరెస్ట్ జరగలేదని ఏసీబీ కోర్టు నిందితుల రిమాండ్ రిజెక్ట్ చేసింది. దీంతో పోలీసులు ప్రొసీజర్ ప్రకారం నోటీసులు ఇవ్వనున్నారు. నిందితులకు నోటీసులు ఇచ్చి విచారణకు హాజరుకావాలని కోరనున్నారు. శంషాబాద్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విచారణ కొనసాగనుంది. లంచం ఇవ్వజూపినట్లుగా ఎలాంటి నగదు లభ్యం కాకపోవడంతో పీసీ యాక్ట్ కేసుల కింద పరిగణనలోకి తీసుకోలేమని న్యాయమూర్తి స్పష్టం చేశారు. నిందితుల అరెస్ట్ విషయంలోనూ 41సీఆర్పీసీ నిబంధనలు పాటించలేదని జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. 41 సీఆర్పీసీ నోటీసులు ఇచ్చి విచారించిన తర్వాత తమ ముందు ప్రవేశపెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.



## కేసీఆర్ డైరెక్షన్‌లో ఫాంహౌజ్ డ్రామా

**ఎమ్మెల్యేల కొనుగోలుతో బిజెపికి సంబంధం లేదు**

**తడిబట్టలతో యాదాద్రిలో బండి ప్రమాణం**

**యాదాద్రి,అక్టోబర్28(ప్రజామంటలు):** కేసీఆర్ డైరెక్షన్‌లో ఫాంహౌజ్ డ్రామా నడిచిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పునరుద్ఘాటించారు. కేసీఆర్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. యాదాద్రికి వెళ్లిన సంజయ్... ఫాంహౌజ్ కొనుగోళ్లపై తడిబట్టలతో ప్రమాణం చేశారు. బీజేపీపై కావాలనే తప్పుడు ఆరోపణలు చేశారన్న సంజయ్... దమ్ముంటే మిగతా... 2లో



## నేరాలను అరికట్టడంలో ఆధునిక సాంకేతికత

- దేశమంతా ఒకే పోలీస్ యూనిఫామ్
- సాధ్యాసాధ్యాలపై చర్చించాలన్న ప్రధాని మోడీ
- పరస్పర అవగాహనతో ముందుకు వెళ్లాలన్న ప్రధాని
- సూరజ్‌కుండ్ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సందేశం

**న్యూఢిల్లీ,అక్టోబర్28(ప్రజామంటలు):** ఒక దేశం-ఒకే పోలీసు యూనిఫాం సాధ్యాసాధ్యాలపై చర్చించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యత రాష్ట్రాలదే అయినప్పటికీ, దీనికి దేశ సమైక్యత, అండతలతో కూడా సంబంధం ఉంటుందని చెప్పారు. మిగతా... 2లో

## డబ్బుల ప్రచారం ఉత్తిదే

- టిఆర్ఎస్ మాస్టర్ ప్లాన్‌లో భాగమే ఫామ్‌హౌజ్
- ఎన్ని జిమ్మిక్కులు చేసినా తెలంగాణలో కెసిఆర్ చాప్టర్ క్లోజ్
- మరోమారు మండిపడ్డ మంత్రికిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,అక్టోబర్28(ప్రజామంటలు):** తెలంగాణ సీఎం కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరోమారు ఫైరయ్యారు. ఎమ్మెల్యేల కొనుగోలు అంశం టీఆర్ఎస్ సృష్టించిన నాటకమేనని కొట్టిపారేశారు. ఆ ఇష్యూపై ఎందుకు మాట మారుస్తున్నారని అడిగారు. తొలుత వంద కోట్లు అని.. ఆ తర్వాత రూ.15 కోట్లు అంటున్నారని గుర్తుచేశారు. తమ పార్టీకో విధానం ఉందని.. రాజీనామా చేసిన తర్వాత నేతలను చేర్చుకుంటామని తెలిపారు. ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అదేవిధంగా తమ పార్టీలో చేరారని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ ఫిరాయింపుల మాస్టర్ అని తెలియజేశారు.ఆ నలుగురు తమ పార్టీలోకి వస్తే ఏంటీ.. రాకపోతే ఏంటీ అని అడుగుతున్నారు. ఎన్నికల కోసం కేసీఆర్ ఏ మాత్రం ఖర్చు చేస్తున్నారో తెలియడం లేదా అని అడిగారు. ఆయనకు కమిషన్లు మిగతా... 5లో

## ఎమ్మెల్యే అరాచకాలను ప్రశ్నిస్తే అడ్డుకొంటారా?

**తెలంగాణ వై ఎస్ ఆర్ సిపి అధ్యక్షురాలువై ఎస్ షర్మిల**

**మల్లాపూర్ మండలం రాఘవ పేట గ్రామంలో టెన్షన్ టెన్షన్**

**వైఎస్ షర్మిల ప్రసంగాన్ని అడ్డుకొనే ప్రయత్నం చేసిన ఎమ్మెల్యే అనుచరులు**



**మెటుపల్లి అక్టోబర్ 29 (ప్రజా మంటలు):** మల్లాపూర్ మండలం రాఘవపేట లో తెలంగాణ వై ఎస్ ఆర్ సిపి అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల మహాప్రస్థానం యాత్రలో ప్రసంగిస్తూ, స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఎన్నికల సమయంలో ముత్యంపేట చక్కెర మిగతా... 2లో

## విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లును ప్రజలంతా వ్యతిరేకించాలి

**-వినోద్ కుమార్ పిలుపు**




**హైదరాబాద్ అక్టోబర్ 28 (ప్రజా మంటలు):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొస్తున్న ఎలక్ట్రిసిటీ (సవరణ) బిల్ 2022ను, ప్రైవేటీకరణ ను టిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయంతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరిస్తే రైతులు,సామాన్య ప్రజలు ఉపయోగించే విద్యుత్ యూనిట్ ధరలు విపరీతంగా పెరుగి, మిగతా... 2లో




## 1న హైదరాబాద్‌కు ఖర్గే..

- మూడోరోజు మొదలైన రాహుల్ యాత్ర
- యలిగండ్ల నుంచి ఉదయమే మొదలైన నడక
- వెంటనడిచిన కాంగ్రెస్ అగ్రనేతలు
- ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సాగుతున్న రాహుల్
- 1న జోడో యాత్రలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు ఖర్గే

**మహబూబ్‌నగర్,అక్టోబర్28(ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేపట్టి 'భారత్ జోడో యాత్ర' 51వ రోజుకు చేరుకుంది. తెలంగాణలో మూడో రోజు పాదయాత్ర మరికల్ మండలం యలిగండ్ల నుంచి యాత్ర మొదలుపెట్టారు. మరికల్, దేవరకద్ర మీదుగా మన్యంకొండ వరకు భారత్ జోడోయాత్ర కొనసాగనుంది. మొత్తం మిగతా... 2లో

## ప్రజానాడి




## అజ్ఞాతంలో ఆ నలుగురు..!

- మొయినాబాద్ ఫాంహౌస్ ఘటనపై చర్చోపచర్చలు
- వివరాలు బయట పెట్టలేకపోయిన పోలీసులు
- ఫోన్ సంభాషణల్లోనూ కానరాని స్పష్టత
- నలుగురు ఎమ్మెల్యేలు ప్రగతిభవన్‌లోనే మకాంపై అనుమానాలు





**హైదరాబాద్,అక్టోబర్28(ప్రజామంటలు):** మొయినాబాద్ ఫాంహౌస్ ఘటన రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఈ ఘటనపై అనేక అను మానాలు తలెత్తుతున్నాయి. నిజంగానే అధికార పార్టీ ఎమ్మెల్యేలను స్వామిజీలు ట్రాప్ చేస్తే... వారి కాల్ డేటా రికార్డులను, ఆడియోల ప్రూఫ్‌లను పోలీసులుగానీ, ఎమ్మెల్యేలుగానీ ఎందుకు బయట పెట్టడం లేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మునుగోడు ఉప ఎన్నిక వేళ టీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రచారంలో ఉంటే.. ఈ నలుగురు ఎమ్మెల్యేలు మాత్రం మొయినాబాద్ ఫాంహౌస్‌లో ఎందుకు ఉన్నారనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. ఇదిలా ఉంటే రూ.100 కోట్ల డీల్‌తో ప్రలోభాలకు గురిచేశారన్న నలుగురు ఎమ్మెల్యేలు కూడా భారీ ప్రజాదరణ ఉన్న నేతలు కాదు. రేగా కాంతారావు, హర్షవర్ధన్ రెడ్డి, రోహిత్ రెడ్డి కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్ లో చేరారు. ఇదంతా పక్కా స్క్రిప్ట్ ప్రకారమే జరిగిందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, మిగతా... 5లో

## కస్తూర్బా బాలికల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్

**ఆసుపత్రిలో చేరిన 12మంది విద్యార్థులు**

**ఘటనపై మండిపడుతున్న తల్లిదండ్రులు**



**జనగామ,అక్టోబర్28(ప్రజామంటలు):** దేవ రుప్పల కస్తూర్బా బాలికల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ అయింది. 12 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులను జనగాం ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. బల్లిపడ్డ భోజనం తినడంతోనే మిగతా... 2లో

# బలపడనున్న భారత్, బ్రిటన్ బంధం

## వ్యూహాత్మక భాగస్వామ్య బలోపేతానికి కృషి – ఇరుదేశాల ప్రధానులు పరస్పర అభినందనలు



**న్యూఢిల్లీ,అక్టోబర్28:** భారత్ తో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని బ్రిటన్ కొత్త ప్రధాని రిషి సునాక్ తెలిపారు. బ్రిటన్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అభినందనలు తెలిపిన భారత ప్రధానమంత్రికి రిషి సునాక్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ఫోన్ లో మాట్లాడారు. భారత్, యూకే మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి కలిసి పనిచేయడం పై ఇద్దరు నాయకులు చర్చించారు. వీలైనంత త్వరగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్‌టిఏ) కుదుర్చుకోవడంపై కూడా మాట్లాడారు. రిషి సునాక్ తో ఫోన్ సంభాషణపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ట్వీట్ చేశారు. బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ తో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. యూకే ప్రధానిగా బాధ్యతలు స్వీకరించినందుకు అభినందనలు తెలిపాన న్నారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి కలిసి పని చేస్తామన్నారు. అలాగే యూకే ప్రధాన మంత్రి రిషి సునాక్ కూడా ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. అనేక రంగాల్లో కలిసి పనిచేయ డానికి ఉత్సాహంగా ఉన్నట్లు తెలిపారు. భద్రత, రక్షణ రంగాలతో పాటు ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకోవడంలో రెండు ప్రజాస్వామ్య దేశాలు ఉమ్మడిగా ఏం సాధించగలవోననే ఉత్సాహం తనలో ఉందన్నారు. బ్రిటన్ కొత్త ప్రధానమంత్రిగా కొత్త ప్రధానమంత్రిగా రిషి సునక్ బాధ్యతలు స్వీకరించడంతో పెండింగ్ లో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై వీలైనంత త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. భారత్‌తో 'ఓపెన్ బోర్డర్స్ మైగ్రేషన్ పాలసీ'కి సంబంధించి హోం సెక్రటరీ సుయెల్లా బ్రేవర్‌మన్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అయితే బ్రిటన్ లో రాజకీయ పరిస్థితుల కారణంగా దానికి సంబంధించి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కాగా రిషి సునాక్ బ్రావర్‌మన్‌ను హోం సెక్రటరీగా మళ్లీ నియమించారు. ఈ ఏడాది జూలైలో రిషి సునాక్ మాట్లాడుతూ.. వీసా విధానంలో మార్పుతో భారతీయ పౌరులకు ప్రయోజనం చేకూర్చడం పై ప్రస్తావించారు. కొత్త విధానం భారతీయ పౌరులకు ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. భారత్, యూకే ఈ సంవత్సరం జనవరిలో ఎఫ్‌టిఏ చర్చలను ప్రారంభించాయి. రెండు దేశాల మధ్య 90శాతం వాణిజ్య సుంకాలను కవర్ చేయడానికి ఇది ఉద్దేశించబడింది. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని దాదాపు ₹100 బిలియన్లకు రెట్టింపు చేయాలని ఎఫ్‌టిఏ లక్ష్యంగా పెట్టుకుంది. బ్రిటన్ విదేశాంగ మంత్రి జేమ్స్‌లకెవెర్లీ శుక్రవారం భారత్‌కు చేరుకోనున్నారు. తొలుత ముంబయికి వెళ్లి 2008 ఉగ్రదాడిలో తాజ్‌ప్యాలెస్ హోటల్లో ప్రాణాలు కోల్పోయినవారికి ఆయన నివాళు లర్పిస్తారు. శనివారం ఢిల్లీలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రమణ్యం జైశంకర్‌తో చర్చలు జరుపుతారు.

# నేరాలను అరికట్టడంలో ఆధునిక సాంకేతికత

(మొదటి పేజీ తరువాయి)

హర్యానాలోని సూరజ్‌కుండ్‌లో రాష్ట్రాల హోం మంత్రులతో శుక్రవారం జరిగిన మేధోమథనం కార్యక్రమాన్ని ఉద్దేశించి మోదీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మాట్లాడారు. సహకారాత్మక సమాఖ్యతత్వానికి ఈ చింతన్ శిబిరం అసాధారణ ఉదాహరణ అని తెలిపారు. రాష్ట్రాలు ఒకదాని నుంచి మరొకటి నేర్చుకోవచ్చునని, పరస్పరం ప్రేరణ పొందవచ్చునని, కలిసికట్టుగా భారత దేశ అభివృద్ధి కోసం పాటుపడవచ్చునని తెలిపారు. ఇది రాజ్యాంగ భావన అని, ప్రజల పట్ల మనకు కల కర్తవ్యమని వివరించారు. 'ఒక దేశం–ఒకే పోలీస్ యూనిఫాం' సాధ్యాసాధ్యాలపై చర్చించాలని పిలుపునిచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యత రాష్ట్రాలకే పరిమితం కాదని, నేరాలు అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయికి చేరుతు న్నాయని తెలిపారు. నేరగాళ్ళు దేశ సరిహద్దుల ఆవలి నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రాలు, కేంద్ర దర్యాప్తు సంస్థలు సమన్వయంతో పని చేయవలసిన అవసరం ఉందని నొక్కి వక్కాణించారు. ఇటువంటి నేరాల విషయంలో పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి సమానంగా స్పందన రానంత వరకు, అన్ని రాష్ట్రాలు వీటిపై పోరాటానికి కలిసిరానంత వరకు, వీటిని ఎదుర్కొనడం అసాధ్యమని చెప్పారు. ప్రధాన మంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం, ఈ మేధోమథనం సదస్సు రెండు రోజులపాటు జరుగుతుంది. అంతర్గత భద్రతకు సంబంధించిన అంశాలపై విధానాల రూపకల్పనకు జాతీయ దృక్పథాన్ని కల్పించేందుకు చేసే ప్రయత్నమే ఈ సదస్సు. పోలీసు దళాల ఆధునికీకరణ, సైబర్ క్రైమ్ మేనేజ్‌మెంట్, క్రిమినల్ జస్టిస్ సిస్టమ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని మరింత ఎక్కువగా వాడటం, భూ సరిహద్దుల నిర్వహణ, తీర ప్రాంత భద్రత, మహిళల భద్రత, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా తదితర అంశాలపై ఈ సమావేశాల్లో చర్చిస్తారు.
కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరుగు తున్న ఈ సమావేశాల్లో ఎనిమిది రాష్ట్రాల ముఖ్య మంత్రులు, 16 రాష్ట్రాల ఉప ముఖ్యమంత్రులు, హోం మంత్రులు పాల్గొన్నారు. . దేశం ముందు ఉన్న సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల వ్యాప్తి, క్రాస్ బోర్డర్ టెర్రరిజం వంటి సవాళ్ళను ఎదుర్కొనడం కోసం ఉమ్మడి వేదికను ఈ సదస్సు అందజేస్తుందని అమిత్ షా చెప్పారు.. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాని మోడీ.. ఉగ్రవాదం, మాదక ద్రవ్యాల స్మగ్లింగ్, మనీ లాండరింగ్ వంటి నేరాలు సరిహద్దులు దాటి జరుగుతున్నాయన్నారు. ఆయుధాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు డ్రోన్లను ఉపయోగిస్తున్నా రని చెప్పారు. నేరాలను అరికట్టేందుకు కొత్త టెక్నాలజీని యూజ్ చేస్తున్నామని తెలిపారు. 5జీతో ఫేషియల్ రికగ్నైజేషన్ టెక్నాలజీ, ఆటోమెటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ టెక్నాలజీ అందుబాటులో ఉందన్న ప్రధాని... క్రిమినల్స్ కంటే 10 అడుగులు ముందు ఉండాలని చెప్పారు. నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మోడీ పిలుపునిచ్చారు.

# 1న హైదరాబాద్‌కు ఖర్గే..

(మొదటి పేజీ తరువాయి)

23.3 కిలో మీటర్ల పాదయాత్ర కొనసాగనుందని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. రాత్రికి మహబూబ్ నగర్‌లో యాత్ర నిలిచిపోతుందని నేతలు తెలిపారు. ఉదయం 6.10 గంటలకు రాహుల్ పాదయాత్ర మొదలు పెట్టారు. కేంద్ర మాజీ మంత్రి జైరాం రమేశ్, ఏఐసీసీ నేత కేసీ వేణు గోపాల్, తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాదయాత్రలో పాల్గొన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర, గోప్లపూర్ కలాన్ లో విరామం తీసుకున్న అనంతరం మళ్లీ సాయంత్రం పాదయాత్ర కొనసాగిస్తారు. మన్యంకొండ దేవాలయం ప్రాంతంలో జరిగే సమావేశంలో రాహుల్ పాల్గొననున్నారు. గురువారం 26.7 కిలోమీటర్ల మేర రాహుల్ నడిచారు. మక్తల్ లో శ్రీ బాలాజీ ఫ్యాక్టరీ వద్ద పాదయాత్రను ముగించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాదయాత్రలో భాగంగా భారత్ జోడో యాత్ర యాత్ర కల్చరల్ కమిటీ చైర్మన్, సిఎల్పి నేత, భట్టి విక్రమార్క ఏర్పాటు చేసిన ఖమ్మం జిల్లా బాణాపురం గ్రామానికి చెందిన డప్పు కళాకారులు ప్రదర్శన ఇచ్చారు. టీ విరామం తర్వాత రాహుల్ గాంధీ డప్పు కళాకారుల వద్దకు వచ్చి వారి ప్రదర్శనను ఆసక్తికరంగా తిలకించారు. డప్పు కళాకారుల విశిష్టత గురించి రాహుల్ కు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గారు వివరించారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణకు చెరుకున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఆ పార్టీ అగ్రనేత, పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర తెలంగాణలో కొనసాగుతోంది. 28వ తేదీ శుక్రవారం ఉదయం ఎల్లిగండ్ల నుంచి ప్రారంభమైంది. అక్కడి నుంచి గోప్లపూర్ కలాన్ చేరుకుంటుంది. సాయంత్రానికి పాదయాత్ర మన్యంకొండ చేరుకుంటుంది. రాత్రికి ధర్మపూర్ లో రాహుల్ గాంధీ బస చేస్తారు. తన పాదయాత్రలో భాగంగా ప్రజలతో మమేకమవుతూ.. వారి సమస్యలు తెలుసుకుంటూ రాహుల్ గాంధీ ముందుకు సాగుతున్నారు. ఈ యాత్రలో రాహుల్ గాంధీతో పాటు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నాయకులు కేసీ వేణుగోపాల్, మాణిక్యం ఠాగూర్, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి నదీమ్ జావిద్, టీపీసీసీ నాయకులు మహేష్ కుమార్ గౌడ్, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాదయాత్రలో భాగంగా రహదారి పక్కన ఉన్న పాఠశాల విద్యార్థులను పిలిచి వారితో కలిసి రాహుల్ గాంధీ కాసేపు నడిచారు. సెప్టెంబర్ 7వ తేదీన తమిళనాడులోని కన్యాకుమారి నుంచి భారత్ జోడో యాత్ర ప్రారంభించిన రాహుల్ గాంధీ పాదయాత్ర 51వ రోజుకు చేరుకుంది. ఇప్పటికే తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ లో పాదయాత్ర పూర్తిచేసిన రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటిస్తున్నారు.
భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో పర్యటించి అక్కడి ప్రజల సమస్యలను తెలుసుకోవడమే లక్ష్యంగా సుదీర్ఘ పాదయాత్రకు రాహుల్ గాంధీ శ్రీకారం చుట్టారు. పాదయాత్రలో భాగంగా అవకాశం వచ్చినప్పుడల్లా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు రాహుల్. పాదయాత్ర చేస్తున్న మార్గంలో అన్ని వర్గాల ప్రజలను కలుసుకుంటూ.. రహదారి పక్కన ఉన్న వారిని పలకరిస్తూ ముందుకు సాగుతున్నారు.

# కస్తూర్బా బాలికల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్

(మొదటి పేజీ తరువాయి)

అస్వస్థతకు గురైనట్లు విద్యార్థులు చెబుతున్నారు. దోసకాయ కూరలో బల్లి పడడంతోనే ఫుడ్ పాయిజన్ అయిందన్నారు. దోసకాయ కూర తిన్న సుమారు 15 మంది వరకు అస్వస్థత గురైయ్యారు. ఫుడ్ పాయిజన్ జరిగిన దేవరుప్పుల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను డీఈవో రాము, ఆర్డీవో మదన్ మోహన్ తనిఖీ చేశారు. ఈ క్రమంలోనే పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం ఫుడ్ పాయిజన్‌పై అధికారులు, విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరోపక్క ఈ ఘటన తర్వాత పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయిస్తున్నారు. పాఠశాలలో జరిగిన ఈ ఘటన అనంతరం పిల్లల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాఠశాలకు చేరుకున్నారు. ప్రిన్సిపల్ సుకన్య నిర్లక్ష్యం వల్లే ఘటన జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్య విషయమేమిటంటే ఈ ఫుడ్ పాయిజన్ ఘటనపై మొదటగా తల్లిదండ్రులకు యాజమాన్యం సమాచారం ఇవ్వనట్టు తెలుస్తోంది. దీంతో విద్యాశాఖ ఉన్నతాధి కారులపై పేరెంట్స్ మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే పాఠశాల ముందు తల్లితండ్రుల ఆందోళన చేపట్టారు. ప్రస్తుతం హాస్టల్‌లో 100 మంది వరకు విద్యార్థులు ఉన్నారు.

## ఉగ్రవాదుల ఏరివేతకు పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

తమ వంతు కృషి చేస్తున్నాయి. ప్రతి జాగిలం సైనికుడిగా మారి ఉగ్రవాదుల్ని మట్టు పెట్టేందుకు సహాయపడుతున్నాయి. జవాన్లతో పాటు దేశ సరిహద్దుల్లో ఆర్మీ డాగ్స్ కాపలా కాస్తున్నాయి. ఇటీవలే ఉగ్రవాదులతో పోరాడి జూమ్ అనే డాగ్ మృతి చెందింది. జమ్ము కశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లాలో జరిగిన ఓ కీలక ఆపరేషన్ ఈ డాగ్ కూడా పాల్గొన్నది. నివాస ప్రాంతాల్లో నక్కిన ఉగ్రవాదులను పట్టుకునే క్రమంలో జవాన్లతో పాటు జూమ్‌ను కూడా అధికారులు రంగంలోకి దింపారు. ఉగ్రవాదులు దాక్కున్న ప్రాంతాలను గుర్తించిన జూమ్.... శరీరంలోకి రెండు బుల్లెట్లు దిగి రక్త మోడుతున్నా.. వెనకడుగు వేయకుండా ధైర్య సాహసాలను ప్రదర్శించింది. అనంతరం ఆ ఇద్దరు ముష్కరులను జవాన్లు మట్టుబెట్టారు. జూమ్‌ను వెంటనే చికిత్స కోసం శ్రీనగర్‌లోని వెటర్నరీ ఆస్పత్రికి తరలించినా.. ఫలితం లేకపోయింది. ఆ తర్వాత ఉగ్రవాదుల ఏరివేతలో కీలక పాత్ర పోషించి అసువులు బాసిన సైనిక శునకం జూమ్‌కు ఆర్మీ ఘన నివాళి అర్పించింది.ద

# ఎలన్‌మస్క్ చేతికి ట్విట్టర్

(మొదటి పేజీ తరువాయి)

కొన్నారు. దాదాపు ఆరు నెలలపాటు పబ్లిక్, లీగల్ వివాదాల తర్వాత గురువారం దీనిని సొంతం చేసుకున్నారు. ట్విటర్‌లో స్పామ్ బాట్స్‌ను చీల్చి చెండాడుతానని ఆయన చెప్పారు. యూజర్లకు కంటెంట్‌ను ఎలా చేరవేయాలో నిర్ణయించే ఆల్గోరిథమ్స్‌ను బహిరంగంగా అందుబాటులో ఉంచుతానన్నారు. విద్వేషం, విభజనవాదాలకు వేదికగా ట్విటర్ పని చేయకుండా చూస్తానన్నారు. అదే సమయంలో సెన్సార్‌షిప్‌ను పరిమితం చేస్తానని తెలిపారు. తాను ట్విటర్‌ను కొనడం వెనుక లక్ష్యం మరింత సొమ్ము సంపాదించుకోవడం కాదని చెప్పారు. మానవాళి అంటే తనకు చాలా ఇష్టమని, దానికి సాయపడేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. అయితే ఈ లక్ష్యాలన్నిటినీ ఏ విధంగా సాధిస్తారు? ఎవరు ఈ కంపెనీని నడుపుతారు? అనే అంశాలపై ఆయన స్పష్టత ఇవ్వలేదు. ట్విటర్ షేర్‌హోల్డర్స్‌కు ఒక్కొక్క షేర్‌కు 54.20 డాలర్లు చెల్లిస్తారు. ఇకపై నుంచి ట్విటర్ ప్రైవేట్ కంపెనీగా పని చేస్తుంది.

# కీలక దశకు మునుగోడు ఎన్నిక ప్రచారం

**30న సిఎం కెసిఆర్ సభకు భారీగా ఏర్పాట్లు**

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి**

**బిజెపి తీరుపై మండిపడ్డ మంత్రులు**



**నల్లగొండ,అక్టోబర్28(ప్రజామంటలు):** మునుగోడు ఉప ఎన్నికల ప్రచారం కీలక దశకు చేరుకుంది. వచ్చే నెల 1న ప్రచార గడువు ముగియనుంది. ఇప్పటికే టిఆర్ఎస్ మునుగోడులో మకాం వేసి ప్రచారాన్ని ఉధృతం చేసింది. ఇందులో భాగంగా 30న చండూరు మండలం బంగారు గడ్డలో ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మునుగోడు ఓటర్లను సీఎం కోరనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సభా ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం బహిరంగసభ ఇన్‌చార్జి, టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లుతో కలిసి మంత్రి ఎర్రబెల్లి సభా ప్రాంగణం అంతా తిరిగి చూశారు. ఈ సందర్భంగా మంత్రి వెంబడి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాఘవ, సీనియర్ నాయకులు కిషన్ రావు తదితర టీఆర్ఎస్ నేతలు ఉన్నారు. బీజేపీ మతతత్వ పార్టీ అని, ప్రజల మధ్య చిచ్చుపెట్టి విచ్ఛిన్నం చేయడమే ఆ పార్టీ విధానమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వ్యాఖ్యానించారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్లకు మద్దతుగా చండూరు మున్సిపాలిటీలో మంత్రి ఎర్రబెల్లి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యే అరూరి రమేశ్, డీసీసీబీ చైర్మన్ రవీందర్ రావు, వరంగల్ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బీజేపీ ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకో లేదని, పైగా మరిన్ని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వాలను కూల్చడం, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం, కుట్రలు, కుతంత్రాలు ఆ పార్టీ సిద్ధాంతాలుగా మారాయన్నారు. ప్రజలు బీజేపీని నమ్మవద్దని, టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్లను భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని ఓటర్లను కోరారు. ఇదిలావుంటే మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీకి దిమ్మ తిరిగేలా ఓటర్లు తగిన తీర్పు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. మునుగోడు ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా చండూరు మండలం బోడంగిపర్తిలో శు క్రవారం పార్టీ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలో నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందన్నారు. బీజేపీ కుట్రలో భాగంగా వచ్చిన ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని పేర్కొన్నారు. ప్రచార సరళి పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా సంతోషం వ్యక్తం చేశారన్నారు.
ప్రతిరోజూ రెండు, మూడుసార్లు మానిటర్ చేశారని వెల్లడించారు. ఈనెల 30న సీఎం కేసీఆర్ బహిరంగ సభకు భారీగా తరలి వచ్చేలా బోడంగిపర్తి, శిర్ధేపల్లి, తాస్కానిగూడెం గ్రామాల నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు గొస్కుల జలంధర్, రాజేశ్, ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, చిట్టిబాబు, ముత్యాల బలరాం రెడ్డి, లింగమూర్తి, సురేందర్ రావు, కట్కూరు సత్తయ్య, మూగల సత్యం, పడిదం వెంకటేశ్, పెద్దూరి భరత్, భాస్కర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం


**ఇసికి ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు**

**న్యూఢిల్లీ,అక్టోబర్28(ప్రజామంటలు):** ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై బీజేపీ జాతీయ నాయకత్వం కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. టీఆర్ఎస్ ఓటమి భయంతో తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు కోసం తమ పార్టీ నాయకులు ప్రయత్నించినట్లు ఆరోపణలు చేస్తున్నందున వాస్తవాలు నిగ్గు తేల్చేందుకు సీబీఐతో విచారణ జరిపించాలని బీజేపీ నాయకులు ఎన్నికల సంఘాన్ని కోరారు. కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, బీజేపీ జనరల్ సెక్రెటరీ అరుణ్ సింగ్ తదితరులు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడి యాతో మాట్లాడిన బీజేపీ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో తమ పార్టీపై అనవసరంగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో నిజా నిజాలు వెలికి తీయాల్సిన అవసరం ఉందన్నారు. వంద మంది ఎమ్మెల్యేల బలమున్న టీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం నలుగురు ఎమ్మెల్యేల వల్ల పడిపోతుందా? అని ఆయన ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ ఓడిపోవడం ఖాయమని బీజేపీ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు.

# కేసీఆర్ డైరెక్షన్‌లో ఫాంహౌజ్ డ్రామా

(మొదటి పేజీ తరువాయి)

ఆధారాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు మీడియా ముందుకు ఎందుకు రావడం లేదని ఫైర్ అయ్యారు. వారిని ప్రగతిభవన్‌లో ఎందుకు దాచారని అన్నారు. మునుగోడులో ఓడిపోతామనే భయం కేసీఆర్‌కు పట్టుకుందని అందుకే కొత్త కుట్రకు తెరలేపారన్నారు. ఎమ్మెల్యేలను ప్రగతిభవన్ లో ఎందుకు దాచిపెట్టారు, స్వాధీనం చేసుకున్న రూ. 15 కోట్లు ఏమయ్యాయని సంజయ్ ప్రశ్నించారు. మును గోడులో బీజేపీ గెలవడం ఖాయమన్న సంజయ్... ఈ ఉపఎన్నికతో టీఆర్ఎస్ కు సమాధి కడతమన్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుపై సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరిన సంజయ్.. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో ప్రమాణం చేశారు. గుండంలో స్నానం చేసి తడిబట్టలతో ఆలయంలోకి వెళ్లిన సంజయ్.. గర్భగుడి ముందు నిల్చుని టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలులో బీజేపీ లీడర్లకు ఎలాంటి ప్రమేయం లేదని ప్రమాణం చేశారు. సవాల్ ప్రకారం తాను ప్రమాణం చేశానని, ఇంతవరకు కేసీఆర్ ఎందుకు రాలేదని సంజయ్ ప్రశ్నించారు.



# ఎమ్మెల్యే అరాచకాలను ప్రశ్నిస్తే అడ్డుకొంటారా?

(మొదటి పేజీ తరువాయి)

ఫ్యాక్టరీని వంద రోజులలో తెరిపించకుంటే, ఫ్యాక్టరీ ముందే ఊరేసుకొంటానని చెప్పి, సంవత్సరాలు గడుస్తున్నా, ప్రజలు ఎన్ని మార్లు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని, ఇచ్చిన మాట తప్పిన ఎమ్మెల్యేను నిలదీయలని ప్రజలను కోరారు. గొడవలు సఅష్టించడం వారి డొల్ల తనానికి నిదర్శనమని ఆమె విమర్శించారు. మరో ప్రక్క ఈ నియోజక వర్గ ఎంపీ ఏమో ఫ్యాక్టరీ ఆస్తులు అమ్ముతా అన్నాడట, ఈ నియోజక వర్గానికి ఒక చేతగాని ఎమ్మెల్యే, మరో చేతగాని ఎంపీ వల్ల ఈ ప్రాంత ప్రజలు ఆర్థికంగా,మానసికంగా నష్టపోతున్నారని షర్మిలా అన్నారు.
వైఎస్సార్ హయాంలో షుగర్ ఫ్యాక్టరీ లను తెరవాలి అనుకున్నారని, పసుపు పచ్చ బంగారం అయ్యిందని, బంగారం తో పోటీ పడి 22 వేల దాకా మద్దతు ధర పలికితే, చేతకాని ఈ ప్రభుత్వ హయాంలో పసుపుకు ఇస్తున్నది ఎంత? ముష్టి 6 వేలు మాత్రమే అని ఆమె ఎద్దేవా చేశారు. షర్మిలా ప్రసంగిస్తున్నంత సేపు, స్థానిక తెరాస నేతలు కొంత మంది గొడవ చేస్తూ, ఆమె ప్రసంగాన్ని అడ్డుకొనే ప్రయత్నం చేశారు. తెరాస కార్యకర్తలు అల్లరి చేస్తున్నా, షర్మిలా తన ప్రసంగాన్ని అలానే కొనసాగణచారు. పోలీసులు తెరాస కార్యకర్తలు షర్మిల వాహనం వైపు రాకుండా అడ్డుకొని, వారిని దూరంగా పంపించి వేశారు.

# అక్రమంగా పిడి యాక్ట్ పెట్టారు

**హైకోర్టులో రాజాసింగ్ కేసు నమోదు**

**విచారణ సోమావారానికి వాయిదా**



**హైదరాబాద్,అక్టోబర్28(ప్రజామంటలు):** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పీడీయాక్ట్‌కు సంబంధించిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. తనపై అక్రమంగా పీడీయాక్ట్‌ను ఫైల్ చేశారని పేర్కొంటూ రాజాసింగ్ హైకోర్టులో కేసును దాఖలు చేశారు. దీన్ని స్వీకరించిన హైకోర్టు...తదుపరి విచారణను సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు వాయిదావేసింది. మరోవైపు రాజాసింగ్ పీడీయాక్ట్ పై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై ప్రివెంటీవ్ డిటెన్షన్ యాక్ట్ అమలుకు అడ్వయిజరీ బోర్డ్ ఆమోదం తెలిపింది. పోలీసులు పెట్టిన పీడీ యాక్ట్‌ను సమర్థిస్తూ తీర్పు వెల్లడించింది. పీడీ యాక్ట్‌ను ఎత్తివేయాలని రాజాసింగ్ భార్య ఉషాబాయీ వేసిన రివోక్ పిటిషన్‌ను రిజెక్ట్ చేసింది. పోలీసులు అందించిన సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించింది. సుప్రీంకోర్ట్ ప్రొసీజర్ ప్రకారమే చర్యలు తీసుకున్నారని గుర్తించింది. చర్లపల్లి సెంట్రల్ జైలులో ఉన్న రాజాసింగ్‌పై నిబంధనల ప్రకారం ఏడాది కాలం పీడీ అమలు చేయాలని ఆదేశించింది. బోర్డ్ ఇచ్చిన తీర్పుపై రాజాసింగ్‌తరుపు న్యాయవాది కరుణసాగర్ అభ్యం తరం వ్యక్తం చేశారు. బోర్డ్ తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టుకు వెళ్తామన్నారు. పీడీ యాక్ట్‌ను సవాల్ చేస్తూ ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ చేశామన్నారు. బోర్డు తీర్పుపై కూడా అప్పీల్‌కు వెళ్తామని చెప్పారు. ఈ నేప థ్యంలో తనపై అక్రమంగా పీడీయాక్ట్ ఫైల్ చేశా రంటూ రాజాసింగ్ హైకోర్టులో కేసును దాఖలు చేశారు.

# విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లును ప్రజలంతా వ్యతిరేకించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు ఎదుర్కొంటారని, దీన్ని తెరాస పార్టీ పూర్తిగా వ్యతిరేకయిస్తుందని వినోద్ కుమార్ అన్నారు. తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఖైరతాబాద్ లోని విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ భవన్ లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గన్నారు.
కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరి వల్ల సామాన్య ప్రజల ఆర్థిక పరిస్థితి దారుణంగా దెబ్బతింటుందని, విద్యుత్ సేవలు అంతంత మాత్రంగానే ఉంటూ టారిఫ్ రేట్లు మాత్రం పెరుగుతాయని, విద్యుత్ ఉద్యోగుల జాతీయ స్థాయి జేఏసీ నవంబర్ 23న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణంగా మద్దతునిస్తుందని ఆయన తెలిపారు..
నవంబర్ 23న న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరిగే భారీ సభలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన లోక్ సభ, రాజ్యసభ సభ్యులు పాల్గని విద్యుత్ ఉద్యోగులకు సంఘీభావాన్ని తెలుపుతారని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామిక విలువలను కాలాసతు, కింద ప్రభుత్వ రంగ సంస్థలు అయినా ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే, బిహెచ్ఇఎల్, హెచ్ ఏ ఎల్, బీడీఎల్, జాతీయ బ్యాంకులతో సహా అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని వినోద్ విమర్శించారు.
ప్రభుత్వాధినేతల మిత్రులకు లాభం చేయాలనే ఆలోచనలో భాగంగానే విద్యుత్ సంస్థలు సంస్థలను ప్రైవేటుపరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చురుకుగా పావులు కదుపుతోందని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను ప్రతి ఒక్కరూ నిరసించాలని, ఉద్యమించాలని కోరారు. లాభాల్లో నడుస్తున్న పబ్లిక్ సెక్టార్ యూనిట్లను అంబానీ, అదాని లకు కట్టబెట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న తీరును, ప్రజా ప్రజా పోరాటాల ద్వారా తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలని వినోద్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యేలను ఎందుకు విచారించడం లేదు

## మొయినాబాద్ ఫామ్‌హౌజ్ ఘటనపై షబ్బీర్ అలీ

**హైదరాబాద్,అక్టోబర్28(ప్రజామంటలు):** రోహిత్ రెడ్డి ఫామ్ హౌజ్‌లో టీఆర్ఎస్, బీజేపీలు డ్రామా ఆడుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ ఆరోపించారు. మొయినాబాద్ ఫాం హౌస్ కేసు వ్యవహారంపై షబ్బీర్ అలీ స్పందించారు. 2014లో భైంసా ఎమ్మెల్యేను మొదటిసారి కొనుగోలు చేశారని విమర్శలు చేశారు.
ఇప్పటివరకు 33 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను టీఆర్ఎస్ కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. అలాగే.. మరో తొమ్మిది రాష్ట్రాల్లో బీజేపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారని చెప్పారు.
టీఆర్ఎస్, బీజేపీలు ఇద్దరు దొంగలేనని షబ్బీర్ అలీ ఫైర్ అయ్యారు. నిజాం నవాబులను మించి కేసీఆర్ కుటుంబానికి ఆస్తులు ఉన్నాయని షబ్బీర్ అలీ చెప్పారు. స్వాధీనం చేసుకున్న 15 కోట్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. పట్టబడిన నలుగురు ఎమ్మెల్యేలను పోలీస్ స్టేషన్‌కు తీసుకు వెళ్లాల్సింది పోయి.. ప్రగతి భవన్‌కు ఎలా తీసుకెళ్తారని మండిపడ్డారు. పోలీసుల తీరును తాను ఖండిస్తున్నానని అన్నారు. ఆ నలుగురు ఎమ్మెల్యేలకు అమ్ముడు పోవడం కొత్తేమి కాదని షబ్బీర్ అలీ చెప్పుకొచ్చారు.

## ఉప ఎన్నికల ప్రచారం,
# మోడీకి పోస్ట్ కార్డ్ల పోస్ట్

**చౌటుప్పల్ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో 9, 10 వార్డులలో భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటికీ



వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి. మంత్రి కేటీఆర్ పిలుపుతో కేంద్ర ప్రభుత్వం చేనేత ముడి సరుకులు, ఉత్పత్తులు లపై విధించిన జిఎస్టి ని వెనక్కు తీసుకోవాలని కోరుతూ పరిధిలో ఆ వార్డులలో పద్మశాలిలతో కలిసి ప్రధాన మంత్రి మోడీ కి రాసిన పోస్ట్ కార్డ్ లను పోస్ట్ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి.

# ధర్మపురిలో బస్తీ సంపర్క్ అభియాన్

**ధర్మపురి అక్టోబర్ 28 (ప్రజామంటలు):** బస్తీ సంపర్క్ అభియాన్ లో బాగంగా ధర్మపురి పట్టణలో, తుమ్మెనాల గ్రామంలో దళిత బస్తీలలో ఇంటింటా కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించే కార్యక్రమాన్ని బిజేపి నాయకులు చేపట్టారు. ఈ కార్యక్రమం



లో ముఖ్య అతిధిగా ఉమ్మడి జిల్లా ల బస్తీ సంపర్క్ అభియాన్ కొ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి. దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం రమేష్, దళిత మొర్చ జిల్లా అధికార ప్రతినిధి బరిగల భూమయ్య, తుమ్మెనాల ఎంపీటీసీ ఆకుబత్తిని తిరుపతి, బిజెపి దళిత మోర్చా మండల అధ్యక్షులు కదారి గంగాధర్, బీజేపీ మండల పట్టణ అధ్యక్షులు సంగేపు గంగారాం, బెజ్జారపు లవన్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్. జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బండారి లక్ష్మణ్, మండల కోశాధికారి దుర్గం సుధాకర్, ముదుసుల రాజేందర్. నారవెని మూర్తి, అయ్యోరి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి
# దేవాలయమునకు విరాళం
### అందజేసిన ఆలయ కమిటీ సభ్యుడు

**కొడిమ్యాల అక్టోబర్ 28 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో నూతనంగా పునః నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి



దేవాలయమునకు కొడిమ్యాల గ్రామానికి చెందిన కొండూరి కొండయ్య- శోభారాణి (ఎల్ఐసిమ ఏజెంట్) చిన్న కుమారుడు ఆలయ కమిటీ సభ్యుడు కొండూరి ప్రవీణ్ - రాధిక సంతానం శివ నాగ సాద్విక, శివ నాగ ప్రణయ భాస్కర్ లు ఈరోజు కూతురు శివ నాగ సాద్విక పుట్టినరోజు సందర్భంగా శాశ్వత చందాదారులుగా 25,016 (ఇరవై ఐదు వేల పదహారు రూపాయలు) విరాళం అందజేసినారు. ఇట్టి విరాళం అందజేసిన దాతల కుటుంబానికి అర్చకులు నాగరాజు రమేష్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి మంగళ శాసనములు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలు, నిర్మాణ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. ఇట్టి విరాళం అందజేసిన దాతలకు ఆలయ నిర్మాణ కమిటీ మరియు గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కాల బట్టి బ్లాక్ రైస్, వరి ధాన్యం సాగు చేస్తున్న
# కనుకులగిద్ధ గ్రామ 'యువ రైతు'

**హుజూరాబాద్ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** హుజూరాబాద్ మండలం కనుకులగిద్ధ గ్రామంలో కంకణాల రమేష్ రెడ్డి అనే రైతు వినూత్నంగా తన పొలంలో కాల బట్టి బ్లాక్ రైస్ ని పండిస్తున్నారు. ఈ బ్లాక్ రైస్ పంట పొలాన్ని వ్యవసాయ



శాఖ అధికారులు శుక్రవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచారులు సునీత పాల్గొని మాట్లాడుతూ.... కాల బట్టి రైస్ లో యాంటీ ఆక్సిడెంట్స్, బి12 విటమిన్, అంతో సైనిన్ ఫైబర్ క్యాన్సర్ నిరోధిక కారకాలు మరియు షుగర్, బీపీ తగ్గించే గుణాలు అధికంగా ఉంటాయని వివరించారు. కంకణాల రమేష్ రెడ్డి పూర్తిగా సేంద్రియ పద్ధతిలో జీవామృతం వేస్ట్ డీకంపోజర్ పులిసిన మజ్జిగ గాని పిచికారి చేస్తూ కాలబట్టిని సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి, ఏఈఓ అచ్యుత్, రైతుబంధు సమితి సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

# కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి, బీజేవైఎం

**మెట్ పల్లి అక్టోబర్ 28 (ప్రజామంటలు):** మెట్ పల్లి పట్టణ బిజెపి బీజేవైఎం ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన బిజెపి కార్యకర్తలు బీజేవైఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు దోనీకెల నవీన్ మాట్లాడుతూ బిజెపి నీతి నిజాయితీ ఆదర్శవంతమైన దేశంలో పరిపాలిస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిన్న పన్నిన ఎన్ని డ్రామాలు వేసిన మీరు జైలుకు వెళ్లక తప్పదు నీ ప్రభుత్వం గద్దె దిగక తప్పదని తెలియజేస్తూ ఈ మునుగోడు ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించి సంబరాలకు సిద్ధమై ఉన్నారనే విషయాన్ని తెలియజేస్తూ వెంటనే రాష్ట్ర ప్రజలందరికీ మీరు నిన్న అసత్య ప్రచారం చేయుటకు డ్రామా తెరలేపిన విషయంపై కేసీఆర్ కేటీఆర్ రాష్ట్ర



నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలుకి సంబంధించి ప్రగతిభవన్ కేంద్రంగా డ్రామాకు తెరలేపిన కెసిఆర్. భారతీయ జనతా పార్టీని బదనం చేయడాని నిరసిస్తూ కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. కేసీఆర్ కేటీఆర్ మీకు దమ్ముంటే ఇది డ్రామా కాదు ఇది నిజం అని నిరూపించుకోవాలని మీరు చూపెట్టిన ఎమ్మెల్యేలను నెత్తిమీద రూపాయి పెట్టి అమ్మకానికి పెట్టిన ఎవరు అర్ధ రూపాయికి కూడా కొనుగోలు చేసే పరిస్థితి ఉండదని మునుగోడు ఉపఎన్నికల్లో ఓడిపోతున్నామని భయంతో బిజెపి నీ బదనం చేయాలని అసత్యం చెప్పి వచ్చిన వాళ్లు బిజెపి వారు పంపారు అని ప్రచారం చేయడం సిగ్గుచేటు నీకు దమ్ముంటే మా రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా ప్రమాణం చేయమని సవాల్ విసిరితే ఇంతవరకు స్పందించని నువ్వు అదేవిధంగా ప్రగతి భవన్ లో గత నాలుగు రోజుల సీసీ ఫుటేజ్ లను మరియు అక్కడ దొరికిన ఎమ్మెల్యేల కాల్ రికార్డులను బయటపెట్టాలని అవసరమైతే సిట్టింగ్ జడ్జీలతో న్యాయ విచారణ చేపించాలని నీవు నీ కుటుంబము ఎన్ని కుట్రలు ప్రజలందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని. డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికెల నవీన్.బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్ ఐటీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మిట్టపల్లి సాయికుమార్ బిజెపిజిల్లా కార్యవర్గ సభ్యులు గంపశ్రీను డాక్టర్ సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ యాదగిరి బాబు బిజెపి మండల అధ్యక్షులు రాజుపాల్ రెడ్డి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు బొడ్ల నగేష్ శివ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ సీనియర్ నాయకులు ఇల్లందుల కృష్ణమాచారి బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఆర్మూర్ రంజిత్, కిషన్ మోర్చ అధ్యక్షులు రూపేష్ రాజ్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు ముద్రకొల రాజ్ కుమార్ ఎస్సీ మోర్చా నాయకులు సుంకే అశోక్, అవినాష్, జుంగుల అనిల్, రాజన్న బీజేవైఎం నాయకులు కలికోట శ్రీకాంత్ పసునూరి ఆనంద్, లావణ్య, తోకల సత్యనారాయణ పసునూరి ఆనంద్, వరలక్ష్మి, సునంద, సునీత, వెంకటేష్, మహేష్, లింగేశ్వర్, ఉదయ్ బీజేపీ బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్దే లక్ష్యం

● **మునిసిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి**

**జగిత్యాల అక్టోబర్ 28 (ప్రజామంటలు):** జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక అధ్యక్షురాలు డా. భోగ శ్రావణి అధ్యక్షతన అక్టోబర్ -2022 మాసము కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగినది. సమావేశములో చైర్పర్సన్ మాట్లాడుతూ ..... పట్టణములో గతములో కంటే చాలా అభివృద్ధి పనులు చేసుకున్నామని తెలుపుతూ ఇట్టి సమావేశంలో (02) ఎజెండా పొందుపరచగా, సెప్టెంబర్-2022 మాసము యొక్క ఆదాయ వ్యయములు మరియు పట్టణమునకు త్రాగు నీటి సరఫరా చేయు ఫిల్టర్ బెడ్స్ నుండి కొత్త బస్సు స్టాండ్ వాటర్ ట్యాంక్ నకు పంపింగ్ చేయు 40 హెచ్.పి. మోటార్ రిపేర్ చేయుటకు గాను కౌన్సిల్ ఆమోదము తెలపడం జరిగినది. పలువురు కౌన్సిలర్లు పలు సమస్యలను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకొని రాగా ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులను అదేశించారు. మరియు కౌన్సిలర్లు వారి వార్డులలోని పాత ఆస్థిపన్ను బకాయి ఉన్న వారికి వన్ టైం సెటిల్మెంట్ స్కీం క్రింద వడ్డీ పై 90% మాఫీ కలదని, ఇట్టి అవకాశం వినియోగించుకునేటట్లు వార్డు ప్రజలకు అవగాహన కల్పించగలరని, ఇట్టి అవకాశం ఈ మాసం చివరి వరకు మాత్రమే కలదని తెలియ చేస్తూ, పట్టణ ప్రజలు సకాలములో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడగలరని కోరారు. ఈ సమావేశంలో వైస్ చెర్మెన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ జి.



గంగాధర్, కౌన్సిల్ సభ్యులు, కొ-ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ ఇంజనీయర్ జి. రాజేశ్వర్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజినీయర్లు జి. శరన్ తేజ, ఎ. అనిల్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలె యెల్లం, జే.ఎ.ఒ గణేష్, టిపిఒ ప్రవీణ్, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సరియైన వైద్యం
# అందినప్పుడే సీఎం కల నెరవేరుతుంది

● **జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**


**జగిత్యాల అక్టోబర్ 28 (ప్రజామంటలు):** జిల్లా వైద్యాధికారి మరియు మెడికల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ.... సీఎం కేసిఆర్ పేద ప్రజల ఆరోగ్యం కోసం వేల కోట్ల రూపాయలు వెచ్చించి వైద్య సదుపాయాలు కల్పించినందుకు పేద ప్రజలకు సక్రమంగా వైద్య సేవలు అందించినపుడే సీఎం కేసీఆర్ కల నెరవేరుతుందని అన్నారు. జిల్లా ఆసుపత్రి మరియు ఎంసిహెచ్ లో వైద్యులు సమయపాలన పాటించి వారి విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. శీతాకాలం దృష్ట్యా వచ్చే రోగాలు రాకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ఏ ఎన్ ఎం మరియు ఆశ వర్కర్స్ లకు ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇవ్వాలని జిల్లా వైద్యాధికారి శ్రీధర్ ను ఆదేశించారు. పేద ప్రజలకు రవాణా మరియు ఆర్థిక బారం తగ్గించేందుకు దయాగ్నొస్టిక్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చిన సీఎం కేసీఆర్ వీటి ద్వారా 57రకాల వైద్య పరీక్షలను ఉచితంగా పేద ప్రజలకు అందిచేవిధంగా జిల్లా కేంద్రంలో అందుబాటులో తీసుకువచ్చారు కాబట్టి ప్రజలందరూ సద్వినియోగం చేసుకోనేవిదంగ గ్రామ గ్రామాన వారికీ అవగాహణ కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు. ఆసుపత్రి కి వచ్చే పేషంట్ మరియు అటెండెంట్ లలో స్టాఫ్ మర్యాద పూర్వకంగా ప్రవర్తించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో రామానుజాచార్యులు, డిఎంహెచ్ఓ శ్రీధర్, సూపరెంటెంట్ రాములు మరియు సుధక్షిణాదేవి పాల్గొన్నారు.

# పొన్నాల లక్ష్మయ్య నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరికలు

**జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** హైదరాబాద్ గాంధీభవన్ లో జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు పంపర మల్లేశ్, పంపర సాగర్ సిపిఎం పార్టీకి రాజీనామా చేసి వారితోపాటు వివిధ పార్టీల నుంచి 100 మంది నాయకులకు టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన పంపర మల్లేశ్ మాట్లాడుతూ.... జనగామ నియోజకవర్గం లో టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వారు తెచ్చిన ప్రాజెక్టులు ఇందిరమ్మ ఇళ్ల తప్ప జనగామ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి పొన్నాల లక్ష్మయ్య నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు నావంతు ప్రయత్నం చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి, జనగామ జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్, ఒబిసి సెల్ జనగామ జిల్లా అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్, జనగామ మండల అధ్యక్షుడు కొన్నె మహేందర్ రెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర కో



కోఆర్డినేటర్ కర్రె రాజశేఖర్, కిసాన్ సెల్ జనగామ పట్టణ అధ్యక్షుడు మోటే శ్రీనివాస్, జనగామ జిల్లా నాయకులు బడికె కృష్ణస్వామి, కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ఇష్టానుసారంగా పెంచిన
# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి
### టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ డిమాండ్

**హుజూరాబాద్ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** దేశం లోని పేద మధ్య తరగతి ప్రజలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెనుభారం మోపుతుందని టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్



ఆరోపించారు. పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుకు నిరసనగా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ పట్టణ కేంద్రం లో విద్యార్థి, యువత ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బైకులను తాడులతో కట్టి బైక్ లను లాగుతూ పెట్రోల్ బంక్ ల వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో
## చిగురుమామిడి మండల టిఆర్ఎస్ నాయకులు

**చిగురుమామిడి అక్టోబర్ 28 (ప్రజామంటలు):** మునుగోడు ఎన్నికలలో భాగంగా శుక్రవారం టిఆర్ఎస్ అభ్యర్థి కోసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తు కి ఓటు వేసి బ్రహ్మాండమైన మెజార్టీతో



గెలిపించాలని చిగురుమామిడి మండలం సిపిఐ, టిఆర్ఎస్ నాయకులు హుస్నాబాద్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చిగురుమామిడి మండల సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్, సుద్దాల ప్రవీణ్, సన్నీల వెంకటేశం, గోలి బాపి రెడ్డి ముప్పడి వెంకట నరసింహారెడ్డి, ఓగులాపూర్ సర్పంచ్ బోయినీ శ్రీనివాస్, పిట్టల రజిత శ్రీనివాస్ , సత్యనారాయణ రెడ్డి మరియు మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, ఉప సర్పంచ్ల పోరం అధ్యక్షులు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, మరియు గాగిరెడ్డి పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు సంపత్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొని కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు,
## మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా జన్మదిన వేడుకలు

**మెట్ పల్లి అక్టోబర్ 28 (ప్రజామంటలు):** మెట్ పల్లి పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకలలో పార్టీ సీనియర్




నాయకులు సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరమ్ చంద్, కొమిరెడ్డి విజయ ఆజాద్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం కొమిరెడ్డి కరంచంద్ మాట్లాడుతూ.... ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంపీ రైసోద్దీన్, కంతి హరికుమార్, పెంట ప్రణయ్, రాజేశ్వర్, నసీరుద్దీన్, కాజా ఆసిఫ్, విమల్, మోసిన్, మారుతి, మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ షర్మిలకు మద్దతుగా చెన్నమనేని

**మల్లాపూర్ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గం ప్రజా ప్రస్థానం పాదయాత్ర లో భాగంగా వైఎస్ షర్మిల మల్లాపూర్ మండలం ముత్యంపేట నిజాం చెక్కెర ఫ్యాక్టరీ ముందు రైతులకు మద్దతుగా షర్మిల చేయబోవు ధర్నాకు మద్దతుగా సిఎస్ఆర్ ఫౌండేషన్ చెన్నమనేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంఘీభావం తెలుపుతున్నాము



అన్నారు. చెన్నమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.... ప్రజా ప్రస్థానం పాదయాత్ర లో భాగంగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ వైఎస్ షర్మిల 2800 కిలోమీటర్ల పాదయాత్ర లో భాగంగా ముత్యంపేట షుగర్



ఫ్యాక్టరీ ముందు ధర్నా చేస్తు ఇప్పుడున్న ప్రభుత్వానికి కనువిప్పు చేయాలని వైఎస్ షర్మిల ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ ముందు ధర్నా చేయడం చాలా సంతోషకరమని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణకు అడుగులు వేయాలని అన్నారు. చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరించడం వల్ల చాలా మంది రైతులకు మేలు జరుగుతుందని, గల్ఫ్ వలస వెళ్లడం తగ్గుతుందని చాలామంది యువకులకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఈ సందర్భంగా రైతు సోదరులు, గల్ఫ్ బాధితులు, గల్ఫ్ కుటుంబాలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# దర్యాప్తు సంస్థలకు స్వయంప్రతిపత్తి ఉండాలి

దర్యాప్తు సంస్థలంటే ప్రతి ఒక్కరికి భయం ఉండాలి. చట్టానికి వ్యతిరేకంగా ఏ పని చేసినా శిక్ష తప్పదన్న భయం కూడా అవసరం. అయితే ఇటీవల కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార పార్టీ తన స్వార్థం కోసం వినియోగించుకుటోందన్న భావన ఉంది. బిజెపి దీనిని తనకు అనుకూలంగా మలచుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి దర్యాప్తు సంస్థలను స్వతంత్రంగా పనిచేసుకోనివ్వాలి. రాజకీయాలకు అతీతంగా నడుచుకునేలా చేయాలి. అలా చేస్తేనే రాజకీయ పార్టీలకు కూడా భయం ఉంటుంది. తెలంగాణలో ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో సిబిఐ దర్యాప్తు జరగాలని బిజెపి కోరుకుంటోంది. అయితే టిఆర్ఎస్ మాత్రం ఎలాంటి డిమాండ్ చేయడం లేదు. ఈ ఘటనను అడ్డం పెట్టుకుని కేవలం రాజకీయ విమర్శలకు మాత్రమే దిగుతోంది. నిజానికి ఈ ఘటనలో రాజకీయ కోణం లేకుండా సిబిఐ విచారణకు డిమాండ్ చేయాలి. ఇది బిజెపి చేసిన పనేనని నమ్ముతున్న టిఆర్ఎస్ విచారణకు ముందుగానే డిమాండ్ చేయాలి. బిజెపి చేస్తున్న డిమాండ్‌పై ఎందుకనో టిఆర్ఎస్ స్పందించడం లేదు. అయితే కేంద్ర దర్యాప్తు సంస్థల్లో అవినీతి ,అక్రమా లకు తావు లేకుండా స్వతంత్రంగా పసనిచేసుకునేలా చేయాలి. సుప్రీంకోర్టు తరహాలో స్వతంత్రంగా దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిజాయితీ లేని అధికారుల కారణంగా సిబిఐ లాంటి సంస్థపైనా విమర్శలు వస్తున్నాయి. నిజానికి కేంద్రం ఆధీనంలోని సిబిఐ, విజిలెన్స్, ఐబి, రా వంటి దర్యాప్తు సంస్థలను పటిష్టంగా ఉంచాలి. వాటిని రాజకీయాలకు అతీతంగా పటిష్టం చేయాలి. వాటంతట అవి సమర్థంగా పని చేసేలా అందులో రాటుదేలిన సమర్థులైన అధికారులను చేర్చాలి. కానీ అలా జరగడం లేదు. కాంగ్రెస్ హయాంలో ఈ సంస్థలను దిగజార్చారు. వాటిని రాజకీయ స్వప్రయోజనాలకు ఉపయోగించుకున్నారు. రాజకీయ నాయకుల ప్రమేయలం వల్ల దేశ ప్రతిష్టను దెబ్బతీస్తుందన్న జ్ఞానం అధికారులకు లేకపోవడం దారుణం కాక మరోటి కాదు. దర్యాప్తు సంస్థలు అవినీతి కేంద్రాలుగా మారితే విదీశీయుల దృష్టిలో మనం ఎంతగా పరువు కోల్పోతామో గమనించడం లేదు. నీతి, నిజాయితీ, నిష్పాక్షికత, విశ్వసనీయతకు మారు పేరుగా నిలవాల్సిన అత్యున్నత కేంద్ర నేర దర్యాప్తు సంస్థ రాజకీయ ఆశ్రిత పక్షపాతం, అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారడం ఆందోళన కలిగిస్తోంది. దేశంలోనే అత్యున్నతమైన ఈ దర్యాప్తు సంస్థలో గతంలో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు సిబిఐ విశ్వసనీయతనే ప్రశ్నార్థకం చేసాయి. వృత్తి నైపుణ్యం, సామర్థ్యం ప్రాతిపదిక కాకుండా తనకు నచ్చిన వారిని, కళంకితులను ఉన్నత స్థానాల్లోకి చొప్పించి ఈ సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ హయాంలో మొదలైన ప్రయత్నాలు మోడీ హయాంలో కూడా కొనసాగాయి. చాలా కాలంగా ఇలాంటి నియామకాల కారణంగా సంస్థ ప్రతిష్ట బజారున పడింది. రాజ్యాంగం




పైన, రాజ్యాంగ విలువల పైన, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సంస్థలపైన వీసమెత్తు కూడా గౌరవం లేని నేతలు ప్రధానులు కావడంతోనే సిబిఐ తాబేదారు సంస్థగా మారింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దీనిని సంస్కరించడం ద్వారా సిబిఐని ఇతర దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. ఈ సంస్థలు ఎలాంటి కేసునైనా సమర్థంగా దర్యాప్తు చేయగలగాలి. ఎపిలో కడపకు చెందిన మాజీ ఎంపి వివేకా నందరెడ్డి హత్య కేసులో సిబిఐ దర్యాప్తులో పురోగతి కనిపించడం లేదు. ఈ కేసులో దర్యాప్తు నత్తనడకన జరగడం, హత్యకు గల కారణాలు గుర్తించకపోవడంతో సంస్థ పనితీరుపై అనుమానాలు కలుగుతున్నాయి. కొందరు అధికారుల తీరు కారణంగా కూడా సంస్థ ప్రతిష్ట మసకబారగలదు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హయాం నుంచే పాలకపార్టీ ప్రత్యర్థులను వేధించడానికి సిబిఐని ఒక పావుగా కేంద్రం వాడుకుంటూ వచ్చింది. అధికారంలో ఉన్న పెద్దల కనుసన్నల్లో దర్యాప్తులు సాగుతున్నాయి. రాజకీయ వ్యతిరేకులను

లోపలేయడం కోసం మాత్రమే సిబి పనిచేస్తుందా అన్న రీతిలో కేసుల తీరు ఉంటోంది. ఇలా చేయడం అలవాటు చేసుకున్న సిబిఐకి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరింత విమర్శలను మూటగట్టుకుంది. విపక్షాలను వేధించడానకే సిబిఐ పనిచేస్తోందన్న విమర్శలు ఇటీవల ఎక్కువ య్యాయి. ఎందుకంటే కాంగ్రెస్ కంటే భిన్నంగా మోడీ ఉంటారను కున్నా..ఉండలేక పోతున్నారు. దెబ్బతిన్న దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పునరుద్ధరించాలి. అలాగే ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని నిలబెట్టాలి. అంతక న్నా ముఖ్యంగా ప్రజాతంత్ర, రాజ్యాంగ బద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు ఇంతకాలం జరిగిన ప్రయత్నాలను ఇకముందు సాగకుండా చూడాలి. రాజ్యాంగ సంస్థలను, జవాబుదారీతనాన్ని, పారదర్శక తను, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోగలం అన్న నమ్మకాన్ని కల్పించాలి. గతంలో అధికారుల అవినీతి వ్యవహారం కూడా సిబిఐ పరువునే కాకుండా మోడీ ప్రభుత్వ ప్రతిష్టను కూడా మంట కలిపాయి.

అందువల్ల ఇలాంటి వ్యవహారాలు ఇక ముందు సాగకుండా మొత్తం వ్యవహారాలను సమీక్షించి దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిబద్ధత కలిగిన, నిఖార్సయిన అధికారులను నియమించాలి. ఆయా సంస్థలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయే ప్రమాదం లేకుండా జాగ్రత్త పడాలి. లోక్‌పాల్ సంస్థను ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో కేసులు దర్యాప్తు చేపట్టడం ద్వారా కేంద్రం తన నిజాయితీని నిరూపించుకోవాలి. ఇప్పటికే ఆయా రాష్ట్రాల సిఎంలు, పలు రాజకీయ పార్టీల నేతలపై జరుగుతున్న దాడులపై ఆరోపణలు ఉన్నాయి. బెదిరింపులకు పాల్పడుతున్నారని టిఆర్ఎస్, తృణమూల్, ఆప్ కాంగ్రెస్ తదితర పార్టీలో నిత్యం ఆరోపిస్తున్నాయి. అంతేగాకుండా మా సిబిఐకి బెదరమన్న అల్టిమేటం ఇస్తున్నాయి. ఇలా దర్యాప్తు సంస్థల ప్రతిష్ట దెబ్బతినకుండా, పటిష్టంగా స్వతంత్రగా పనిచేసేలా చేయడం ప్రభుత్వ విధి. అందుకు తగు విధంగా ప్రయత్నాలు చేయాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం


"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## ఆత్మవిశ్వాసం

వివేక్ వాళ్ళ నాన్న కాలేజిలో లెక్చరర్ గా పనిచేస్తున్నాడు. బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవడం వల్ల వివేక్‌ని ఉపాధ్యాయులు ఇష్టపడేవారు. వివేక్ తీరిక సమయాల్లో లైబ్రరీకి వెళ్లి పుస్తకాలు చదువుకునేవాడు. వివేక్ వాళ్ళ సైన్స్ మాస్టర్ చెప్పే పాఠాలు , శాస్త్రవేత్తల కథలు , విజ్ఞాన విషయాలు శ్రద్ధగా, ఆసక్తిగా వినేవాడు.

వివేక్ బర్త్డేకి వాళ్ళ నాన్న సైకిల్ కొనిచ్చాడు. ఆదివారం స్వంతంగా సైకిల్ తొక్కాలని వాళ్ళ ఇంటి ముందరవున్న రోడ్డులో తొక్కడం మొదలు పెట్టాడు. కానీ బ్యాలెన్స్ సరిగ్గా కుదరలేదు. ఏ బ్రేక్ ఎప్పుడు వేయాలో



తెలియని వివేక్‌పోయి అక్కడే కొత్తగా కడుతున్న ఇంటి ముందు కుప్పగా పోసిన రాళ్ళకి గుద్దుకుని పడిపోయాడు. కాలుకి దెబ్బ తగిలి రక్తం కారసాగింది. వెంటనే కొద్దిగా వాపురావడం తీవ్రమైన నొప్పితో విలవిలాడిపోయి కేకలు పెట్టడంతో వాళ్ళ అమ్మానాన్నలు పరిగెడుతూ వచ్చి లేవదీసి ఓదార్చినా లాభం లేక పోవడంతో ఆసుపత్రికి తీసు కెళ్ళారు. డాక్టర్ పరీక్షలు చేసి లోపల ఎముక కొద్దిగా చిట్లిందని, కట్టుకట్టి మందులు ఇచ్చి ఒక నెల రెస్ట్ తీసుకుంటే సరి పోతుందని చెప్పాడు.

వివేక్‌ని ఇంటికి తీసుకొచ్చి వాళ్ళ అమ్మా నాన్నలు సైకిల్ నేర్చుకునేటప్పుడు జాగ్రత్తగా నేర్చుకోవాలి, అయినా నేర్చు కునేటప్పుడు ఇవన్ని మామూలే. మందులు వేసుకుని నెల రెస్ట్ తీసుకుంటే నీవు అందరిలా నడవగాలవి అని ధైర్యం చెప్పారు.

ఆ రాత్రి వివేక్ కాలి ఎముక చిట్లిందని డాక్టర్ చెప్పిన మాట గుర్తుకొచ్చి ఆలోచనలో పడ్డాడు. నెల రోజులు బడి పోతుంది . అసలు కాలు బాగా అవుతుందా? గాయం మానినా నేను అందరిలా నడవగలనా? కుంటిగా నడుస్తానా? అందరు కుంటివాడని ఎగతాళి చేస్తారా ? అనుకుంటూ కళ్ళ నీళ్ళు పెట్టుకుని సరిగా నిద్ర రాక పక్కపై అటు ఇటు కదులుతున్నప్పుడు బుర్రలో మెరుపులా ఎప్పుడో సైన్స్ మాస్టర్ చెప్పిన కథ గుర్తుకోచింది .

స్టీఫెన్ హాకింగ్ అనే గొప్ప భౌతిక శాస్త్ర వేత్త కథ అది . స్టీఫెన్ హాకింగ్ తన ఇరవై ఒకటవ వయసులో 'మోటార్ న్యూరాన్ ' అనే వ్యాధి వెన్నెముకకు సోకి నెమ్మదిగా వ్యాపించి అతని కాళ్ళు చేతులు చచ్చు పడిపోయి వీల్ చెయిర్ కే పరిమితమైపోయాడు . తల, చేతి వెళ్ళు తప్ప శరీర భాగాలు ఏవి కదలలేకపోయినా నిరాశ ,నిస్పృహలు తనదగ్గరకు రానీయక ఆత్మ విశ్వాసం తో తన వీల్ చైర్ కు కంప్యూటర్ అమర్చుకుని అంతరిక్షంలో ని బ్లాక్ హెూల్స్ గురించి పరిశోధించి ప్రపంచానికి 'బ్లాక్ హెూల్స్, బేబి యూనివర్సెస్, ఏ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్స్ లాంటి పుస్తకాలు రచించి. ఎన్నో అద్భుత విషయాలు ప్రపంచానికి తెలియచేసాడు. ఎన్నో పదవులు, అవార్డులు అందుకున్నాడు.


మాస్టర్ చెప్పిన ఈ కథ వివేక్ ఆలోచనల్లో మార్పు తీసుకొచ్చింది . శరీరమే సహకరించని స్టీఫెన్ హాకింగ్ అన్ని అద్భుతాలు చేయడానికి కారణం అతని తనమీద తనకున్న నమ్మకం , ప్రేమ , ఆత్మవిశ్వాసం .నమ్మకం ,లక్ష్యం వుంటే సాధించనిది లేదు . నేను అందరిలా నడవగలను , స్వంతంగా సైకిల్ తొక్క గలను అనే ఆలోచన రాగానే కళ్ళ నుండి ఆనంద భాష్పాలు రాలగా నిద్రలోకి జారుకున్నాడు .

పొద్దున్నే లేచి బ్రెష్ చేసుకోగానే వివేక్ కు వాళ్ళ అమ్మ పాలు ఇచ్చింది . నాన్న నెలరోజులు రెస్ట్ లొ చదువుకోవడానికి కాలేజి లైబ్రరీ నుండి పుస్తకాలు తెచ్చి ఇచ్చాడు . పుస్తకాలును వివేక్ చూడగా వాటిలో ఐన్స్టీన్, మథర్ తెరిస్సా , ఎన్నో విజ్ఞాన విషయాలు తెలిపే పుస్తకాలు వుండడం చూసి సంతోషించాడు .

– కంచనపల్లి ద్వారకనాథ్, అమరావతి
7981499423

## సర్పపూజకు ఉద్దిష్టమైనది నాగుల చవితి

కార్తీక శుక్ల పక్ష చవితిని "నాగుల చవితి" అని పిలుస్తారు. ఇది సర్పపూజకు ఉద్దిష్టమైన దినం. కార్తీక శుద్ధ చవితి నాడు నాగవ్రతం చేయాలని చతుర్వర్గ చింతామణి చెపుతున్నది. శ్రీనాధుని శివరాత్రి మహాత్మ్యంలో ఇలా వర్ణింప బడినది. "చలి ప్రవేశించు నాగుల చవితి నాడు, మెరయు వేసవి రథసప్తమీ దివసమున, అచ్చ సీతు ప్రవేశించి బెచ్చు పెరిగి, మార్గశిర పౌష మాసాల మధ్యవేళ". పై గీతాన్ని బట్టి నాగుల చవితి కార్తీక మాసంలో వస్తుందని అర్థమవు తున్నది. నాగులు, గరుడులు, వానరులు, రాక్షసులు, అసురులు వీరంతా వేరువేరు జాతుల వారంటారు మానవ శాస్త్రజ్ఞులు. అస్సాం దక్షిణ భాగంలో ఉన్న నాగాయ్ కొండలలో ఇప్పటికీ నాగజాతి వారున్నారు. నాగులకు,



ఆంధ్రులకు ప్రాచీన కాలమునుండి విశేష సంబంధముంది. భారతావనిలో అనేక ప్రదేశాలలో నాగజాతి వారున్నట్లు చరిత్ర చెపుతున్నది. కాశ్మీర రాజులు తాము కర్కోటక నాగ రాజు సంతతి వారమని చెప్పుకునే వారు. నాగపూరు రాజన్యులు తాము పుండరీక నాగరాజు సంతతికి చెందిన వారమని ప్రకటించు కునే వారు. ఆంధ్రులూ నాగజాతి వారనే వాదన కూడా లేకపోలేదు. బౌద్ధ ధర్మమంటే నాగులకు ఆనురక్తి ఉన్నట్లు, బుద్ధునికి పరమ భక్తులై నాగులు బౌద్ధాన్ని ఆదరించి, అవలంబించారని బౌద్ధ వాఙ్మ యంలో అనేక గాథలు తెలుపుతున్నాయి.

ఏలాపత్ర నాగుడు, ముచిలింద నాగుడు మొదలైన వారు బౌద్ధ గాథలలో ప్రసిద్ధులు. దిక్కులను పాలించే లోకపాలకులకు, నాగులకు సంబంధమున్నట్లు బౌద్ధుల విశ్వాసం. అమరావతి, నాగార్జున కొండతో పాటు అవిభక్త కరీంనగర్ జిల్లాలోని ప్రాచీనమైన ధూళికట్ట తదితర ప్రాంతాలలో బౌద్ధ శిల్పాలలో నాగరాజుల, నాగి మల చిత్రాలున్నాయి. ప్రాచీనాంధ్రులు నాగులను కటి ప్రదేశం నుండి పైభాగమంతా మనిషి రూపంలో, క్రింది భాగమంతా సర్ప రూపాలలో చెక్కారు. నాగరాజు చిత్రాలకు తలపైన ఐదు పడగలుంటాయి. నాగినికి ఒక్కటే పడగ. భారతావనిలో నాగపూజ ఆదినుండీ ఆచరణలో ఉంది. గౌతముడు తన గృహ్య సూత్రాలలో పేర్కొనగా యజ్ఞ మంత్రాలలో నాగుల స్తుతి పేర్కొనబడింది. నాగశిలలు, నాగ కల్లులూ, ప్రతిమలు ప్రతి చోట దర్శన మిస్తాయి. పుట్టిన బిడ్డలు చని పోతుంటే సంతానం నిలవడానికి నాగ ప్రతిష్ఠలు చేయడం ఆరాధించడం ఆచారంగా ఉంది. పాములు భూమి అంతర్భాగమందు నివసిస్తూ భూసారాన్ని కాపాడే ప్రాణులుగా సమస్త జీవకోటికి " నీటిని" ప్రసాదించే దేవతలుగా తలచేవారు. ఇవి పంటలను నాశనంచేసే క్రిమికీటకాదులను తింటూ, పరోక్షంగా "రైతు" కు పంటనష్టం కలగకుండా చేస్తాయి. అలా ప్రకృతి పరంగా అవి మనకు ఎంతో సహాయ పడుతూ ఉంటాయి. ఆదినుండీ ఆంధ్రులు, నాగారాధకులుగా ఉన్నారు. "నన్నేలు నాగన్న నాకులమునేలు, నాకన్న వారల, నాయింటి వారల, అప్తుల మిత్రుల, నందరను నేలు, పడగ దొక్కిన, పగ వాడనుకోకూ, నడుము దొక్కిన నావాడను కొనుమూ తోక తొక్కిన తొలగుచు పొమ్ము, ఇదిగో! నూక నిచ్చెదను మూకను నాకిమ్ము, పిల్లల మూకను నాకిమ్ము" అని నాగేశ్వరుని ప్రార్థించడం అనవాయితీగా ఉంది. ఐదు తలల పాములను వెండితో గాని, మట్టి తోనైనా చేసి పూజించడం ఆచారం. చెవిలో చీము పట్టినా, వినపడక పోయినా, చెవులను బంగారు, వెండితో చేయించి శివాలయాలకు సమర్పించడం పరిపాటిగా ఉంది.

అనంత, వాసుకి, శేష, పద్మనాభ కంబల, కర్కోటక, అశ్వతర, ధృతరాష్ట్ర, శంఖపాల, కాళీయ, తక్షక, పింగళి అని 12రకాల సర్పాలను ఒక్కొక్క నెలలో పూజించడం ప్రాచీన సాంప్రదాయంగా ఉండేది. ప్రపంచంలో శాస్త్రవేత్తలకు తెలిసిన దాదాపు అన్ని రకాల పాములున్న దేశం భారత దేశమే. మానవుని మానసిక శక్తికి హిందూదేశంలో పాము చిహ్నంగా ఉంది. మానసిక శక్తికి వేదాంత పరిభాషలో కుండలినీ శక్తి అని పేరు. నిస్సంగుల తపస్సు అంతా ఈ కుండలినీ శక్తిని లేపుటకే. కుండలినీ శక్తిని గ్రీకు భాషలో "స్పీరిమా" అంటారు. స్పీరిమా అంటే సర్ప వలయం. కుండలినిని సర్పంటైన్ గా పిలుస్తారు. శరీరమనే పుట్టకు తొమ్మిది రంధ్రాలు ఉంటాయి. వాటినే నవరంధ్రాలు అంటారు. మానవ శరీరంలో నాడులతో నిండివున్న వెన్నెముకను ' వెన్నుబాము' అని అంటారు. మూలాధారం నుండి సహస్రారము వరకు వెన్నెముక మధ్యనుండి సర్పాకారముగ కుండలినీ శక్తి అనబడు సుషుమ్నా నాడిని లేవ జూపడమే నాగపూజ ప్రధాన ఉద్దేశమని విజ్ఞుల భావన.

కుండలినీ శక్తి మూలాధార చక్రంలో "పాము" ఆకారమువలెనే వుంటుందని "యోగశాస్త్రం" చెబుతోంది. ఇది మానవ శరీరంలో నిదురిస్తున్నట్లు నటిస్తూ... కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే విషాల్ని గ్రక్కుతూ, మానవునిలో ' సత్వగుణ' సంపత్తిని హరించి వేస్తూ ఉంటుందని అందుకు నాగుల చవితి రోజున ప్రత్యక్షంగా విష సర్పపుట్టలను ఆరాధించి పుట్టలో పాలు పోస్తే మానవునిలో ఉన్న విషసర్పం కూడా శ్వేతత్వం పొంది, అందరి హృదయాలలో నివసించే ' శ్రీమహావిష్ణువు నకు తెల్లని ఆదిశేషువుగా మారి శేషపాన్పుగా మారాలని కోరికతో చేసే సత్కర్మనే నాగుపాము పుట్టలో పాలు పోయుటలోగల అంతర్యమని భావన.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## శిలాజ ఇంధనాలతో పెనుముప్పు

**గ్లోబల్ వార్మింగ్‌కు ఇదే కారణమని వెల్లడి**

**న్యూఢిల్లీ,అక్టోబర్28:** శిలాజ ఇంధనాల పెరుగుదలతో ప్రపంచానికి పెనుముప్పు తప్పదని ఓ నివేదిక తేల్చింది. బొగ్గు, చమురు, గ్యాస్ వంటి శిలాజ ఇంధనాలను విపరీతంగా వాడుతుండటంతో.. గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోతుందని.. దీంతో లక్షలాది మందిప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొంది. భవిష్యత్తులో మరింత తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆ నివేదిక హెచ్చరించింది. ఒక్క భారత్‌లోనే 2 నిమిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారని 'ద లాన్సెట్ కౌంట్‌డౌన్ ఆన్ హెల్త్ అండ్ క్లైమేట్ చేంజ్' అనే నివేదిక వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ వాతావరణ సంస్థ వంటి 50 సంస్థలకు చెందిన 99 మంది నిపుణులు ఈ నివేదనకు రూపొందించారు. ఈ శతాబ్దం చివరి నాటికి గ్లోబల్ వార్మింగ్ 2.7 డిగ్రీల సెల్సియస్ పెరగనుందని నివేదిక తెలిపింది. ఈ శిలాజ ఇంధనాల వాడకం వల్ల ఏర్పడే కాలుష్యం కారణంగా.. గతేడాదిలో భారత్‌లో 3,30,000 మంది ప్రాణాలు కోల్పోయారని ఆ నివేదిక వెల్లడించింది. అంటే ప్రతి 2 నిమిషాలకు 1.2 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. గతేడాదిలోనే చైనాలో 3,80,000 మరణాలు సంభవించగా.. ఐరోపా దేశాల్లో 1,17,000 మంది, అమెరికాలో 32 వేల మంది మరణించారు. శిలాజ ఇంధనాల




వాడకాన్ని తగ్గించడంతో పాటు ఆరోగ్య కార్యక్రమాలపై మరింత దృష్టి పెట్టాలని ప్రపంచ దేశాలకు సూచించారు.

శిలాజ ఇంధనాల పెరుగుదలతో ఆహార భద్రత, అంటు వ్యాధుల వ్యాప్తి, అధిక ఉష్ణోగ్రతలు, విద్యుత్ సంక్షోభం, గాలి కాలుష్యం వంటివి పెరుగుతాయని హెచ్చరించింది. మరణాల రేటు కూడా గణనీయంగా పెరుగుతుందని నిపుణులు హెచ్చరిం చారు. శిలాజ ఇంధనాలకు రాయితీలు ఇవ్వడం తగ్గించాలని సూచించారు. వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే వినాశనం తప్పదని చెప్పారు. మరోవైపు ఢిల్లీలో ఎయిర్ పొల్యూషన్ మరోసారి పెరిగింది. పూర్ కేటగిరి నుంచి వెరీ పూర్ కేటగిరికి చేరింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 354కు చేరింది. దీంతో గాలిలో నాణ్యత తగ్గింది. దీపావళి తరువాత నుంచి ఎయిర్ క్వాలిటి తగ్గిందని అధికారులు చెబుతున్నారు. సోమవారం రాత్రి 312 ఉండగా మంగళవారానికి 302కి చేరి మెరుగు పడింది. అయితే నిన్న మరోసారి ఎయిర్ పొల్యూషన్ పెరిగింది. పొల్యూషన్ కారకాలు వాతావరణంలో పెరిగి పోయాయని వాతావరణ శాఖ అధికారులు అన్నారు.


## ప్రధాని మోడీ సమర్థుడైన నేత

**రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు**

**ఉక్రెయిన్‌లో యుద్ధానికి పశ్చిమ దేశాలు ఆజ్యం**

**అణుయుద్ధం ఆలోచన లేదని వెల్లడి**

**న్యూఢిల్లీ,అక్టోబర్28:** ప్రధాని మోడీపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు కురిపించారు. మోడీ దేశభక్తుడని..ఆయన నాయకత్వంలో దేశం చాలా అభివృద్ధి చెందిందని వ్యాఖ్యానించారు. మోడీ దేశభక్తుడు. ఆయన మేకిన్ ఇండియా ఆలోచన ఆర్థికంగా, నైతికంగా ఎంతో గర్వించదగినది. మోడీ గొప్ప విజన్ ఉన్న నాయకుడు. ఆయన ప్రధాని అయినప్పటినుంచి భారత్ అన్ని రంగాల్లో శక్తివంతంగా రూపుదిద్దుకుందని అన్నారు. ప్రపంచ రాజకీయాల్లో ఇండియా కీలక పాత్ర పోషిస్తుందని పుతిన్ అన్నారు. బ్రిటీష్ కాలం నుంచి ఆధునిక రాజ్యంగా మారడంలో విపరీతమైన పురోగతిని సాధించిందని చెప్పారు. ఇండియాతో రష్యాకు ఎలాంటి సమస్య లేదని.. అన్ని విషయాల్లో పరస్పరం సహకరించుకుంటున్నట్లు చెప్పారు. భవిష్యత్ లోనూ ఇది కొనసాగుతుందన్నారు. ప్రధాని మోడీ కోరినట్లుగా ఎరువుల సరాఫరాను పెంచామని..ఇది ఇండియాలో వ్యవసాయ రంగ ప్రగతికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉక్రెయిన్‌పై అణ్వాస్త్రాలను ప్రయో గించాలన్న ఉద్దేశం తమకు లేదని పుతిన్ స్పష్టం చేశారు. ప్రపంచంపై ఆధిపత్యాన్ని కాపాడుకునేందుకు పశ్చిమ దేశాలు సాగిస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఉక్రెయిన్ సంక్షోభం తలెత్తిందన్నారు. ఇతర దేశాలపై తమ పెత్తనం సాగించేందుకు ప్రమాదకరమైన, క్రూరమైన క్రీడ ఆడుతున్నా యంటూ అమెరికా సహా దాన్ని మిత్రపక్షాలపై ఆయన విరుచుకుపడ్డారు. ఉక్రెయిన్‌లో యుద్ధానికి పశ్చిమ దేశాలు ఆజ్యం పోస్తున్నాయని రష్యా అధ్యక్షులు పుతిన్ విమర్శించారు. అయితే అమెరికా, దాని మిత్ర దేశాలు చిట్టచివరికి రష్యాతోనే భవిష్యత్ గురించి మాట్లాడాల్సివస్తుందని ఆయన అన్నారు. మాస్కోలోని వల్డై డిస్కషన్ క్లబ్‌లో ఆయన వార్షిక ప్రసంగం చేశారు. వలసవాదంతో పాశ్చాత్య దేశాలు అంధకారంలో కూరుకుపోయా యని, మిగతా ప్రపంచాన్ని అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని విమ ర్శించారు. రష్యాకు ఉక్రెయిన్‌ను పక్కలో బ్లలెంలా యుద్ధోన్మాదంతో ఎగ దోస్తున్న పశ్చిమ దేశాల వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. 'పశ్చిమ దేశాలు ఆడుతున్న ప్రమాదకరమైన ఈ మురికి ఆటలు రక్తసిక్తమైనవి' అని తీవ్ర



ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా, నాటోతో ఉత్తమ సంబంధాలు నిర్మించుకోవాలనే రష్యా ప్రయత్నాలను పశ్చిమ దేశాలు తిరస్కరిస్తున్నాయని, రష్యాను బలహీన పర్చాలన్నదే దానికి కారణమన్నారు. డాలర్‌ను ఒక ఆయుధంగా ఉపయోగించి అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయాలని అమెరికా చూస్తోందని పుతిన్ ఆరోపించారు. అంతర్జాతీయ వాణిజ్యం కోసం డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఇతర దేశాలు చేస్తున్న చర్యలు వేగవంతమవుతాయని పుతిన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## రైతువేషంలో కెఏ పాల్ ప్రచారం

**నల్లగొండ,అక్టోబర్28(ప్రజామంటలు):** ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ మునుగోడు ఉపఎన్నిక ప్రచారంలో దూసుకుపోతున్నారు. తనదైన స్టైల్‌లో ప్రచారం నిర్వహిస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నారు. రోజుకో గేటప్‌లో చిత్ర విచిత్రంగా ప్రచారం చేస్తూ కాబోయే సీఎం తానేనంటూ ప్రజలకు చెబుతున్నారు. మొన్న చెప్పులు కుడుతూ కనిపించిన పాల్.. తాజాగా రైతు వేషంలో ప్రత్యక్షమయ్యారు. తలకు కండువా కట్టుకుని చేతిలో కర్ర పట్టుకుని.. రైతులతో కలిసి వారితో కాసేపు ముచ్చటించారు. వారితో కలిసి నడుస్తూ తన మాటలతో నవ్వించాడు. సమస్యలను అడిగి తెలుసుకుని తాను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్‌కు ఓటు వేస్తే అభివృద్ధి జరగదని కేఏ పాల్ చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికారంలోకి వచ్చినా ప్రజలకు చేసేదేమి లేదన్నారు. ఓట్ల కోసం మద్యం పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు ధర్మం వైపే ఉంటారని కేఏ పాల్ అన్నారు. తన ప్రచారాన్ని అడ్డుకోవడానికి కేసీఆరే స్వయంగా పోలీసులను పంపించి వాగ్వాదం సృష్టిస్తున్నారని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తనను ఎవరూ ఆపలేరని పాల్ చెప్పుకొచ్చారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.

## ఆజ్మీర్ దర్గాను దర్శించుకున్న కవిత

**హైదరాబాద్,అక్టోబర్28(ప్రజామంటలు):** టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గాను సందర్శించారు. అజ్మీర్‌లోని ఖ్వాజా మోహియుద్దీన్ చిస్తీ దర్గాను సందర్శించి చాదర్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా దర్గా పెద్దలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు ఆమె పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ చేస్తున్న కృషిని ఆమె మత పెద్దలకు వివరించారు. కేసీఆర్ నాయకత్వంలో లౌకికత్వానికి తెలంగాణ ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. అనంతరం పుష్కర్, శ్రీనాథ్‌జీ దేవాలయాన్ని ఎమ్మెల్సీ కవిత సందర్శించి పూజలు చేశారు. ఆమె వెంట బోధన్ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆజం అలీ, కుద్దూస్, నవీద్ ఇక్బాల్, అలీం తదితరులు ఉన్నారు.



## డబ్బుల ప్రచారం ఉత్తిదే

(మొదటి పేజీ తరువాయి)

వస్తాయని, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో ముడుపులు అందాయని విమర్శలు చేశారు. ప్రచారం కోసం విమానాలే కొంటున్నారని విరుచుకుపడ్డారు. ఆ అంశంతో తమ పార్టీకి ఏం సంబంధం లేదని చెప్పారు. మోసం చేయడం కేసీఆర్ నైజం అని పేర్కొన్నారు. రిమాండ్ పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చిందంటే అర్థం చేసుకోవాలని సూచించారు. ఢిల్లీలో సీఎం కేసీఆర్ మీడియాతో మాట్లాడతారనే విషయంపై మీడియా ప్రతినిధులు కిషన్ రెడ్డితో తెలుపగా.. ఆయన ఎక్కడ పీసీ పెట్టుకున్న తమకు ఫరవాలేదని తెలిపారు. లండన్, న్యూయార్క్, వాషింగ్టన్.. అవసరమైతే పాకిస్థాన్‌లో లాహోర్‌లో పెట్టుకున్న ఫర్లేదు అని తెలిపారు. తాము తప్పుచేస్తే భయపడతామని వివరించారు. టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తున్నామని తప్పుడు ప్రచారం చేశారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. 86 కెమెరాలతో షూట్ చేశారని తాను నిన్న చూశానని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. వారు 86 వేల కెమెరాలతో షూట్ చేసిన ఫరవాలేదని పేర్కొన్నారు. తాము భయపడం అని.. ఏ తప్పు చేయలేదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం అని తెలిపారు.12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తీసుకుని మంత్రుల్ని చేయలేదా? అని ప్రశ్నించారు. ఇదేదో తొలిసారి జరుగుతున్నట్లు ప్రచారం చేశారని మండిపడ్డారు. నందు తెలుసు కానీ... ఆయన తన అనుచరుడు కాదని స్పష్టం చేశారు. నందు ఇప్పుడు టీఆర్ఎస్ లోనే ఉన్నార న్నారు. ఎవరైనా పదువులకు రాజీనామా చేస్తేనే పార్టీలో చేర్చుకుంటామని తెలిపారు. ఆ నలుగురిని తమ పార్టీలో చేర్చుకుంటే ప్రభుత్వం పడిపోతుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చేస్తున్నామని ప్రచారం చేశారన్నారు. ఎమ్మెల్యేలను కొనేందుకు బీజేపీ ప్రయత్నించిందని ప్రచారం చేశారని మండి పడ్డారు. ఆ నలుగురు మా పార్టీలోకి వస్తే ఏంటి?.. రాకపోతే ఏంటి అని అన్నారు. 'మీ నుంచి నీతులు నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు. మీలాగా మా దగ్గర అంత డబ్బు లేదు. తెలంగాణలో టీఆర్ఎస్‌ను గద్దె దించడం ఖాయం' అని స్పష్టం చేశారు. బీజేపీ ముందు విఠలాచార్య సినిమాలు పనిచేయవన్నారు. కేసీఆర్ ఢిల్లీలో కాకుంటే ఎక్కడైనా ప్రెస్‌మీట్ పెట్టుకోవచ్చని కిషన్‌రెడ్డి తెలిపారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోళ్ల ఆరోపణలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కోట్ల రూపాయలు దొరికాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అసలు పార్టీ ఫిరాయింపులకు కేసీఆర్ గ్రేట్ మాస్టర్ అంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ ప్రెస్ మీట్ ఢిల్లీలో కాదు.. లండన్ లో కూడా పెట్టుకోవచ్చంటూ ఆయన ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యే కొనుగోళ్ల వ్యవహారం పై న్యాయమూర్తి ఆధ్వర్యంలో సీబీఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. పార్టీలకు పార్టీలను టీఆర్ఎస్ లో కలుపుకుంది ఎవరో అందరికి తెలుసునన్నారు. ఇతర పార్టీలో గెలిచిన వారిని డబ్బులు పెట్టి కొనే సంస్కృతిని తీసుకువచ్చింది కేసీఆర్ కాదా అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీలోని ఆర్ట్స్ గ్యాలరీ భవన్ లో అక్బర్ సాహెబ్ ఆర్టిస్ట్ చిత్రాల ప్రదర్శన కార్యక్రమాన్ని కిషన్ రెడ్డి ప్రారంభించారు.

ఇక్కడ మోడీ చిత్రాలతో పాటు 50కి పైగా చిత్రాలను ప్రదర్శనలో ఉంచారు. నరేంద్ర మోడి చిన్న నాటి నుంచి ప్రధాని పదవి వరకు చేపట్టిన కార్య క్రమాలు, దేశంలో తీసుకు వచ్చిన మార్పులను తెలియ జెప్పే పెయింటింగ్‌లను దుబాయ్‌లో ఉండే అక్బర్ అద్భుతంగా చిత్రీకరణ చేశారు. అద్భుతమైన అంత ర్జాతీయ ప్రమాణాలతో దుబాయ్‌లో ఉండే అక్బర్ పెయింటింగ్ లతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల కొనుగోళ్ల ఆరోపణలపై కిషన్ రెడ్డి స్పందించారు.

## దేశంలో ఆర్ఎస్ఎస్, బిజెపిలు కలసి విధ్వంసం

**వారికి మద్దతుగా నిలుస్తున్న టిఆర్ఎస్**

**ధరణి పోర్టల్‌తో భూములు కాజేసే పనిలో కెసిఆర్**

**జోడో యాత్రలో రాహుల్ విమర్శలు**

**మహబూబ్‌నగర్,అక్టోబర్28:** దేశంలో ఆర్ఎస్ఎస్, బిజెపిలు కలసి విధ్వంసం సృష్టిస్తున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అలాంటి బీజేపీకి టిఆర్ఎస్ మద్దతు పలుకుతుందన్నారు. ఉభయ సభల్లో బీజేపీకి, టీఆర్ఎస్ మద్దతుగా ఉందన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో రాహుల్ భారత్ జోడో యాత్ర కొనసాగుతుంది. ధరణి పోర్టల్ పై రాహుల్ కీలక కామెంట్స్ చేశారు. ప్రతి రోజు సాయంత్రం సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ చూస్తారని.. ఎక్కడెక్కడ భూములున్నాయి.. ఎవరి భూములు లాక్కోవాలని కేసీఆర్ చూస్తారంటూ ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రాజుల పాలన కొనసాగుతుందని రాహుల్ విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అటవీ హక్కుల చట్టం పూర్తిగా అమలు చేస్తామని హమీ ఇచ్చారు. దళితుల భూములకు వారికే పూర్తి హక్కులు కల్పిస్తామన్నారు. అలాగే ఉ÷ు లో మార్పులు చేస్తామని, రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. జనం సమస్యలు తెలుసుకునేందుకే ఈ యాత్రను చేస్తున్నాట్టుగా రాహుల్ స్పష్టం చేశారు. భారత్ జోడో యాత్రకు సంపూర్ణంగా మద్దతు పలికినందుకు రాష్ట్ర ప్రజలకు రాహుల్ ధన్యవాదాలు తెలిపారు. రోజు 25 కిలోమీటర్లు నడిచినప్పటికీ శ్రమ , అలసట అనిపించటం లేదన్నారు. ఈ యాత్ర ఎక్కడా ఆగదని కాశ్మీర్ లోనే పూర్తవుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ పేద, బడుగు, బలహీన వర్గాల పార్టీ అన్న రాహుల్... బీజేపీ, టీఆర్ఎస్ రెండు ఒకటేనన్నారు. ఎన్నికల ముందు ఈ రెండు పార్టీలు డ్రామాలాడుతాయన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడ్డ కారు

**ఒకరు మృతి..మరొకరు ఆస్పత్రిలో చేరిక**

**మహబూబాబాద్,అక్టోబర్28:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో విషాదం చోటు చేసుకుంది. ప్రమాదవాశాత్తు కారు బావిలో పడడంతో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు కారులోనే చిక్కుకున్నారు. మరో ముగ్గురు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. భద్రాద్రి కొత్తగూడెం టేకులపల్లికి చెందిన ఐదుగురు వరంగల్ జిల్లా పర్వతగిరి అన్నారం షరీఫ్ కు కారులో వెళ్తుండగా మరో ఇద్దరు లిఫ్ట్ అడిగి కారులో ఎక్కారు.

ఏడుగురుతో వస్తున్న కారుకే సముద్రం బైపాస్ వద్ద అదుపుతప్పి బావిలో పడిపోయింది. ముగ్గురు వ్యక్తులు ప్రాణాలతో బయటపడగా. ఒకరు మృతి చెందారు మరొకరు అపస్మారక స్థితిలో ఉండగా చికిత్స కోసం మహబూబాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మరో ఇద్దరూ కారులోనే ఉండిపోయారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు గాలింపు చర్యలను చేపట్టారు.

## బ్లాక్ హెరాయిన్ స్వాధీనం

**డ్రగ్ విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్ట్**

**హైదరాబాద్,అక్టోబర్28:** సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని గాజుల రామారంలో డ్రగ్ విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను బాలానగర్ జోన్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి బ్లాక్ హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన మనోజ్, రామారామ్‌లు ఉపాధి కోసం కొన్ని రోజుల క్రితం నగరానికి వలస వచ్చి నార్సింగి ప్రాంతంలో నివాసిస్తున్నారు. రాజస్థాన్‌లో మాదకద్రవ్యాలకు అలవాటుపడ్డ ఇద్దరు అక్కడి నుంచి తక్కువ ధరకే బ్లాక్ హెరాయిన్‌ను కొనుగోలు చేసి నగరంలో అధిక ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు గాజులరామారం లోని అన్నపూర్ణాదేవి ఆలయం వద్ద డ్రగ్‌ను విక్రయిస్తుండగా వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుంచి హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినామని పోలీసులు వెల్లడించారు.

## ముదిరాజుల రిజర్వేషన్‌కు ప్రత్యామ్నాయమే పరిష్కారం!

**- పిట్టల రవీందర్**



తెలంగాణ రాష్ట్రంలోని వెనకబడిన తరగతుల జనాభాలో సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ప్రకారం అత్యధిక జనాభాసంఖ్యను కలిగిఉన్న ముదిరాజులు తమ రిజర్వేషన్ సౌకర్యం కోసం దాదాపు పన్నెండు సంవత్సరాలకు పైగా చేస్తున్న న్యాయపోరాటం అక్టోబర్ 11వతేదీనాడు భారతదేశ అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తుదితీర్పుతో నీరుగారిపోయింది. ఉమ్మడిరాష్ట్ర ఉనికి కాలంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి చొరవతో ముదిరాజులను బీసీ-డీ నుండి బీసీ-ఏ గ్రూపులోకి మారుస్తూ జీవో 15 పేరుతో వెలువరించిన ప్రభుత్వ ఉత్తర్వులు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోకుండానే నిర్వీర్యమైపోయాయి. ఈ ఉత్తర్వులను సవాలుచేస్తూ బీసీ-ఏ గ్రూపులోని కొన్ని సామాజిక వర్గాలు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వేసిన పిటీషన్‌పై ముదిరాజులకు వ్యతిరేకంగా తీర్పును వెలువరించడంతో 2010లోనే ముదిరాజులు సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ పన్నెండు సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఈనెల 11వతేదీన తుదితీర్పును వెలువరిస్తూ ఈ అంశంపై దాఖలైన అన్ని పిటీషన్‌లను భారత అత్యున్నత న్యాయస్థానం త్రోసిపుచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోని రాజ్యాంగబద్ధమైన వెనకబడిన తరగతుల కమీషన్ ద్వారా వీలున్న ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి పరిష్కారాన్ని సూచించాలని సుప్రీంకోర్టు ఈ తీర్పు సందర్భంగా ఆదేశించింది. వెనకబడిన తరగతుల కమీషన్ సమగ్ర అధ్యయనం ఆధారంగా చేసిన సిఫారసులతో ఒక రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వెలువరించిన ఉత్తర్వులపై దేశంలోని అత్యున్నత న్యాయస్థానం పన్నెండు సంవత్సరాల సుదీర్ఘ కాలయాపన తర్వాత ఎలాంటి పరిష్కారాన్ని సూచించకుండా తిరిగి అదే రాష్ట్ర ప్రభుత్వానికి పరిష్కారమార్గాలను అన్వేషించాలని సూచించడంతో రెండు తెలుగురాష్ట్రాలకు చెందిన ముదిరాజుల సామాజికవర్గం ప్రజలు అగమ్యగోచరంలో ఆవేదన చెందుతున్నారు.

విశ్రాంత ఐ.ఏ.ఎస్. అధికారి అనంతరామన్ అధ్యక్షతన 1968లో రాష్ట్రంలోని వెనకబడిన తరగతుల్లో విద్యా, ఉద్యోగ రంగాల్లో వెనకబడిన కులాలకు సంబంధించిన జాబితాతో పాటుగా, రిజర్వేషన్‌లపరంగా వర్గీకరణకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసేందుకు అప్పటి ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1970లో సమర్పించిన నివేదికలో తెనుగు, ముత్రాసి, బంటు, తదితర పేర్లతో ఉనికిలోఉన్న ముదిరాజులను 'విముక్తజాతుల'కు సంబంధించిన వారిగా గుర్తించినప్పటికీ, సాంప్రదాయ వృత్తికి సంబంధించిన విషయంలో స్పష్టత ఇవ్వకపోవడం కారణంగా ఇతర కులాలకు సంబంధించిన వర్గీకరణలో బీసీ-డీ గా గుర్తించింది. అనంతరామన్ కమిటీ నివేదిక ప్రకారం విముక్తజాతులన్నింటినీ బీసీ-ఏ గ్రూపుగా వర్గీకరించి, ఇదే గ్రూపులో చేర్చాల్సిన ముదిరాజులను మాత్రం బీసీ-డీ గ్రూపులో 'పొరపాటు'గా చేర్చినట్లుగా 2009లో అప్పటి బీసీ కమీషన్ సమర్పించిన నివేదకలో వ్యక్తం చేసిన అభిప్రాయం ఆధారంగా వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలోని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులను బీసీ-డీ నుండి బీసీ-ఏ గ్రూపులోకి మారుస్తున్నట్లు జీవో 15, తేదీ 19.02.2009 ఉత్తర్వులను జారీ చేసింది. బీసీ-ఏ గ్రూపులో ఉన్న కొన్ని కులాలకు చెందిన ప్రతినిధులు ఈ నిర్ణయాన్ని సవాలుచేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించడంతో ప్రభుత్వ ఉత్తర్వులను (జీవో నెంబర్ 15) కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. ఆశ్చర్యం కలిగించే అంశం ఏమిటంటే, అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి యుద్ధప్రాతిపదికన ముదిరాజులను బీసీ-డీ నుండి బీసీ-ఏ గ్రూపులోకి మారుస్తూ జీవో 15 ఉత్తర్వులను విడుదల చేయడానికి, తదనంతర పరిణామాల్లో హైకోర్టు ఈ ఉత్తర్వులను అమలులోకి రాకుండా కొట్టివేయడంలోనూ తిరిగి ఆయనే స్వయంగా చొరవతీసుకున్నారనే చర్చ ముదిరాజ్ సామాజికవర్గం ప్రజల్లో ఇంకా సజీవంగానే ఉన్నది. 2009 ఫిబ్రవరిలో ముదిరాజులను బీసీ-ఏ గ్రూపులో మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం, ఆ తర్వాత రెండు నెలల వ్యవధిలోనే 2009 ఏప్రిల్‌లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడం లాంటి వరుస పరిణామాలు, అత్యధిక జనాభా సంఖ్యను కలిగిఉన్న ముదిరాజుల ఓట్లను సమీకరించే రాజకీయ కుట్రలో భాగంగానే అమలుకు అవకాశంలేని ఉత్తర్వులను పావుగా వాడుకున్నారనే ఆరోపణలు కూడా బలంగా ఉన్నాయి.



కాగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ముదిరాజ్ కులసంఘాలకు చెందిన నాయకులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో వాదోపవాదాలు విన్న సుప్రీంకోర్టు 28.10.2010 రోజున మూడునెలల్లో పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా జస్టిస్ ధళవ సుబ్రహ్మణ్యం నాయకత్వంలోని బీసీ కమీషన్ నివేదికను తయారుచేసేందుకు అవసరమైన కసరత్తును నిర్వహించింది. 2011నాటికి ఈ కమీషన్ కాలపరిమితి ముగిసిపోవడం, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉధృతం కావడం, తదితర అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో సుప్రీంకోర్టు విధించిన మూడు నెలల గడువులోగా రాష్ట్ర ప్రభుత్వం తన నివేదికను సమర్పించలేదు. ఈ పరిణామాల క్రమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదాకా (జూన్ 2014) ముదిరాజుల రిజర్వేషన్ అంశం వాయిదాలతో కాలయాపన జరిగింది. ఈ క్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు డాక్టర్ బండా ప్రకాశ్ సుప్రీంకోర్టు కేసులో ఇంప్లీడ్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బి.ఎస్. రాములు చైర్మెన్‌గా ప్రప్రథమ బీసీ కమీషన్ ఏర్పాటయ్యింది. కొత్తగా ఏర్పాటైన బీసీ కమీషన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ కేసులో ఇంప్లీడ్ అయ్యింది. అయితే 28 అక్టోబర్ 2010 నాడు సుప్రీంకోర్టు ఆదేశించినట్లుగా ఎలాంటి నివేదికను బీసీకమీషన్ నుండి సమర్పించకుండా వాయిదాలు కోరుతూ మరోమారు కాలయాపనతో దాగుడుమూతలాడింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో 05.07.2018 రోజున బీసీ కమీషన్ తన నివేదికను సమర్పించడానికి డిసెంబర్ 2018 వరకూ అవకాశాన్ని కల్పిస్తూ, ఈ విషయంలో మరోసారి ఎలాంటి అవకాశాలను ఇచ్చేదిలేదని ఖరాఖండిగా ఆదేశాలు జారీ చేసింది. అయితే సుప్రీంకోర్టు తుది ఆదేశాలకు లోబడి బీసీకమీషన్ తనకిచ్చిన గడువులోగా ఎలాంటి నివేదికలను కోర్టుకు సమర్పించలేదు.

జూలై 2018 నుండి సుప్రీంకోర్టు ఈ కేసు విషయంలో అక్టోబర్ 11తేదీనాడు తుదితీర్పును వెలువరించేదాకా అంటే దాదాపు 50 నెలల సుదీర్ఘ విరామ కాలంలో ముదిరాజుల రిజర్వేషన్ సౌకర్యం కోసం కొట్లాడుతున్నామని చెప్పుకుంటున్న సంఘాలుగానీ, వాటి నాయకులుగానీ, సుప్రీంకోర్టు కేసులో భాగస్వాములు కావడం ద్వారా అనేక వ్యయప్రయాసలకోర్చి రిజర్వేషన్ సమస్యను పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామని చెప్పుకుంటున్న సదరు కులపెద్దలుగానీ, ముదిరాజుల సంక్షేమానికి పెద్దపీటవేస్తున్నామంటూ ప్రతి ఎన్నికల సందర్భంలోనూ పునరుద్ఘాటించుకుంటున్న పార్టీలుగానీ, గడచిన రెండు సార్వత్రిక ఎన్నికల్లో ముదిరాజుల మద్దతును పొందిన అధికారపార్టీ నాయకత్వంలోని ప్రభుత్వం గానీ, ఆ ప్రభుత్వం తరపున స్పందించవలసిన బీసీ కమీషన్‌గానీ ... ముదిరాజుల రిజర్వేషన్ సమస్యను పరిష్కరించే విషయంలో నిమ్మకు నీరెత్తినట్లుగానే వ్యవహరించాయనడంలో సందేహంలేదు. విచిత్రమేమిటంటే వెనకబడిన తరగతులలో అత్యధిక జనాబా సంఖ్యను కలిగిఉన్న ముదిరాజుల సామాజికవర్గం నుండి తెలంగాణ స్వంతరాష్ట్రంలో రెండుదఫాలుగా నియమించిన 'బీసీ కమీషన్'లలో ముదిరాజులకు ఎలాంటి ప్రాతినిధ్యం కల్పించలేదు. 2018 డిసెంబరులోగా బీసీ కమీషన్ ద్వారా తన నివేదికను సమర్పించాలంటూ ఆఖరి అవకాశంగా రాష్ట్రప్రభుత్వానికి ఈ దేశ సర్వోన్నతన్యాయస్థానం చేసిన హెచ్చరికలను బేఖాతరుచేసి, 50 నెలలు అకారణంగా కాలయాపనకు పూనుకున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మీద కోర్టు ధిక్కరణ కేసు వేయాలనే ఆలోచన కూడా చేయకపోవడం ముదిరాజ్ కులసంఘాల పనితీరుకు నిదర్శనం!

ఇదిలాఉండగా, ఈ నెల 11వతేదీన ఈ కేసు విషయంలో సుప్రీంకోర్టు వెలువరించిన తుదితీర్పు సందర్భంగా ప్రస్తావించిన అంశాలు, ఇచ్చిన ఆదేశాలు, చేసిన సూచనలు రెండు తెలుగురాష్ట్రాలకు చెందిన ముదిరాజ్ సామాజికవర్గం ప్రజలను మరింత గందరగోళపరస్తూ, ఆందోళనలకు గురిచేస్తున్నాయి. దాదాపు పన్నెండు సంవత్సరాల క్రితం ఏ రాష్ట్ర ప్రభుత్వమైతే ముదిరాజులను బీసీ-డి నుండి బీసీ-ఏ గ్రూపులోకి మారుస్తూ జారీచేసిన ఉత్తర్వులను ఉమ్మడిరాష్ట్ర హైకోర్టు కొట్టివేసిందో, తిరిగి అదే రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరించే బీసీ కమీషన్ ఈ సమస్యకు పరిష్కారాన్ని సూచించాలని సుప్రీంకోర్టు తన తుదితీర్పులో ఆదేశించింది. తుది పరిష్కారాన్ని సూచించే సందర్భంలో గతంలో తెరమీదికి వచ్చిన అభ్యంతరాలను, ఆలోచనలను, వాదలన్నింటినీ పరిగణలోకి తీసుకోవాలని, వాటిమీద బహిరంగ చర్చలను నిర్వహించడం ద్వారా అందరి అభిప్రాయాలను క్రోడీకరించాలని, ఈ క్రమంలో వెలువరించే పరిష్కారం మీద తలెత్తే అనుమానాలను, ప్రశ్నలను వ్యక్తం చేసేందుకు కూడా అవకాశాలుంటాయని ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తుదితీర్పులో వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో ముదిరాజుల రిజర్వేషన్ సమస్య పరిష్కారానికి వీలున్న ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడం, వాటిని సాధించుకునే దిశలో ఆచరణాత్మక కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకోవడం, 'సమిష్టి ఆలోచన-ఉమ్మడి కార్యాచరణ' పద్ధతిలో ఆ ప్రణాళికలను అమలుపరచగలిగే దీక్షాదక్షతలు కలిగిఉన్న ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని నిర్మించుకోవడమే రెండు తెలుగురాష్ట్రాలకు చెందిన ముదిరాజ్ సామాజిక వర్గం ప్రజలకు అందుబాటులో ఉన్న ఏకైక మార్గం!

(వ్యాసకర్త 'ముదిరాజ్ అధ్యయన వేదిక' వ్యవస్థాపకులు - 99630 62266)

## అజ్ఞాతంలో ఆ నలుగురు..!

(మొదటి పేజీ తరువాయి)

పినపాక ఎమ్మెల్యే రేగా కాంతరావు, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిలు తమను కొందరు వ్యక్తులు ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. రూ. 100 కోట్ల ఆఫర్ ఇచ్చారని రోహిత్ రెడ్డి చెప్పారు. అయితే ఘటన జరిగిన రోజు నుంచి ఆ నలుగురు ఎమ్మెల్యేలు కనిపించకుండా పోయారు. మొయినాబాద్ ఫాంహౌస్ ఘటన తర్వాత ఎమ్మెల్యేలు నేరుగా ప్రగతిభవన్‌కు వెళ్లినట్లు తెలుస్తోంది. కేసీఆర్‌తో ఘటనకు సంబంధించి పూర్తి



వివరాలు ఆయనకు చెప్పినట్లు సమాచారం. ఆ రోజు రాత్రి అక్కడే బస చేసిన నలుగురు ఎమ్మెల్యేలు మరుసటి రోజు ప్రెస్‌మీట్ పెడతారని వార్తలు వచ్చాయి. అయితే రోజులు గడుస్తున్నా అలాంటిదేం జరగలేదు. ఇంతకీ ఆ నలుగురు ఎమ్మెల్యేలు ఎక్కడున్నారన్నది ప్రస్తుతం మిలియన్ డాలర్ క్వశ్చన్‌గా మారింది. తాజాగా పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఫేస్ బుక్‌లో ఓ పోస్టు చేశారు. ఇవాళ పెద్దసారు ప్రెస్ మీట్ ఉంటుందని అందులో రాసుకొచ్చారు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ తో పాటు ఆ నలుగురు ఎమ్మెల్యులు మీడియా ముందుకు వచ్చే అవకాశముంది. కేసీఆర్ కూడా ప్రెస్ మీట్ పెట్టి అన్ని విషయాలపై క్లారిటీ ఇస్తారనే ప్రచారం జరిగినా..ఇంత వరకు ప్రెస్ మీట్ పెట్టింది లేదు. ఈ అంశంపై టీఆర్ఎస్ నాయకులెవరు మాట్లాడొద్దని కేటీఆర్ ఆదేశించారు. కేసు కోర్టు పరిధిలో ఉన్నందున ఎటువంటి వ్యాఖ్యలు చేయొద్దన్నారు. మరోవైపు పోలీసులకు ఏసీబీ కోర్టు షాక్ ఇచ్చింది. ముగ్గురు నిందితుల రిమాండ్ ను ఏసీబీ కోర్టు న్యాయమూర్తి తిరస్కరించారు. సరైన ఆధారాలు లేవంటూ రిమాండ్ పిటిషన్‌ను జడ్జి కొట్టేశారు. దీంతో పోలీసులు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు ఫాంహౌస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ఆడియో లీక్స్ వైరల్‌గా మారాయి. ఆడియో క్లిప్స్ ను ప్రగతిభవన్ వర్గాలు లీక్ చేశాయని తెలుస్తోంది. తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, రామచంద్రభారతి మాట్లాడినట్లుగా ఉన్న ఫోన్ రికార్డు బయటికొచ్చింది. ఈ నెల 24కు ముందు ఈ ఆడియో సంభాషణ జరిగినట్లు చెబుతున్నారు. పార్టీ మారడంపై తనను నందు సంప్రదించాడని ఎమ్మెల్యే రోహిత్ అంటున్నట్లుగా ఆడియోలో ఉంది. తనతో పాటు మరో ఇద్దరు ఎమ్మెల్యేలు వస్తారని పైలట్ రోహిత్ రెడ్డి వారితో చెబుతున్నారు. బీజేపీ నేత బీఎల్ సంతోష్ తనకు తెలుసన్నట్లుగా స్వామి మాట్లాడినట్లు ఆడియోలో ఉంది.

తనకు ఎదగడానికి అవకాశాలు ఇస్తా మన్నారని పైలట్ రోహిత్ అన్నారు. అయితే ఈ టేపుల్లో ఎక్కడా డబ్బుల ప్రస్తావన, బెదిరింపులు లేక పోవడం కీలకంగా మారింది. అయితే డబ్బులిస్తామ న్నారని.. బెదిరించారని రోహిత్ ఫిర్యాదు చేసినట్లు ఉంది. ముందే ఫోన్లో మాట్లాడితే 26 వరకు రోహిత్ ఫిర్యాదు చేయలేదా అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నా యి. ఈ నెల 24కు ముందే ఫోన్ రికార్డు చేసింది ఎవరన్న ప్రశ్న తెరపైకి వస్తోంది. రాష్ట్ర ఎమ్మెల్యేల ఫోన్లన్నీ పోలీసులతో ట్యాపింగ్ చేస్తున్నారా అన్న అనుమానాలు రాజకీయ వర్గాల్లో పెరుగుతున్నాయి. తమను కొందరు వ్యక్తులు ప్రలోభాలకు గురిచేసేం దుకు ప్రయత్నించారని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతరావు, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిలు ఆరోపించారు.

## బిజెపి మహిళలపై డిఎంకె నేత నోటిదురుసు

(మొదటి పేజీ తరువాయి)

కమలం మాత్రం వికసించదన్నారు. డిఎంకె నేత సైదైరు సాదిక్ చేసిన ఈ వ్యాఖ్యలపై ఖుష్బూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను పురుషులు దుర్భాషలాడారంటే.. వారు ఎలాంటి వాతావరణంలో పుట్టి పెరిగారో అర్థమవుతుందని, ఇలాంటివారే మహిళల గర్భాన్ని అవమానిస్తారని మండిపడ్డారు. ఇదేనా ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో విరాజిల్లు తున్న ద్రవిడ సంస్కృతి అని ట్విటర్ వేదికగా ఖుష్బూ విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలపై డిఎంకె సీనియర్ నేత, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సోదరి కనిమొళి బహిరంగ క్షమాపణలు తెలిపారు. మహిళలను కించపరుస్తూ తమ పార్టీ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఓ మనిషిగా, మహిళగా తాను బహిరంగ క్షమాపణలు చెబుతున్నానని పేర్కొన్నారు. స్టాలిన్ ఇలాంటి చర్యలను ఉపేక్షించబోరని చెప్పారు. సైదైరు సాదిక్ కూడా క్షమాపణలు తెలిపారు. కుష్బూతో సహా ఏ నేతనూ బాధపెట్టాలనే ఉద్దేశం తనకు లేదని, గతంలో తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెబుతున్నానని సాదిక్ పేర్కొన్నారు.

## బిజెపి తప్పుడు పనులను ప్రశ్నించాలి

**వారు ఎక్కడైనా ఇలాగే చేస్తారన్న ప్రకాశ్ రాజ్**

**హైదరాబాద్,అక్టోబర్28:** తెలంగాణలో బీజేపీ అనుసరిస్తున్న తప్పుడు రాజకీయ విధానాలపై నటుడు ప్రకాశ్ రాజ్ స్పందించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి అలజడి సృష్టించడం బీజేపీకి అలవాటుగా మారిందని వ్యాఖ్యానించారు. అదే పని ఇప్పుడు తెలంగాణలోనూ చేస్తున్నారన్నారు. 'ఆ దొంగలకు వేరే పని తెలీదు. ఇక్కడ కొత్తగా ఏమీ చెయ్యట్లేదు. కర్ణాటక, మహారాష్ట్ర.. ఇలా అన్ని చోట్లా వారు ఇలానే చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలి. బీజేపీ, మోడీనో కాదు.. ఎవరైనా ఇలాంటి పనిచేస్తున్నప్పుడు ప్రజలు, మీడియా ప్రశ్నించాలి' అంటూ ఓ నటుడిగా తన అభిప్రాయాన్ని మీడియా ముందు వ్యక్త పరిచారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని ప్రకాశ్ రాజ్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌ల ఆలోచనలు తనకు ఇష్టమని.. వారు తనను ఎంతో గౌరవిస్తారని చెప్పారు. కేసీఆర్ కొన్ని విషయాల్లో చాలా స్ట్రాంగ్‌గా ఉంటారని.. ప్రస్తుత పరిస్థితుల్లో అలా ఉండక తప్పదన్నారు. అయితే, ఆయన వైఖరి కొందరికి నచ్చలేదని చెప్పారు. తెలంగాణ ప్రజలు ఆయన్ని అర్థం చేసుకొని కేసీఆర్ వెంట ఉంటారని ప్రకాశ్ రాజ్ అన్నారు.




# జనగామలో హెూటళ్ళ తనిఖీ

## నిబంధనలకు విరుద్ధంగా నిల్వ పదార్థాలు

## రూ. 15 వేల జరిమానా

**జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** పురపాలక సంఘం జనగామ పట్టణ పరిధి హెూటళ్లు అదికార్లు శుక్రవారం తనిఖీ చేసి జరిమానా విధించారు. జనగామ



మున్సిపల్ కమిషనర్ జె.రజిత,మేనేజర్ జి. రాములు,ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ మల్లిగారి మధు, జవాన్లు పారిశుద్ధ్య సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో హెూటళ్ల అపరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకము, నిబంధనలకు విరుద్ధంగా నిల్వపదార్థాలు కలిగి ఉన్న(9) హెూటల్లు (1) బేకరీ షాపుకు మొత్తం కలిపి 15వేల రూపాయలు జరిమానా విధించినట్లు కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ముస్తఫాపూర్ గ్రామంలో శతాధిక (105) వృద్ధురాలు మృతి



**భీమదేవరపల్లి అక్టోబర్ 28 (ప్రజామంటలు):** మండలంలోని ముస్తఫాపూర్ శుక్రవారం శతాధిక వృద్ధురాలు బొడ్డు దేవమ్మ (105) వయోభారంతో మృతి చెందారు. ఆమె 1913 జన్మించగా, ఆరు తరాలను చూసింది. వృద్ధురాలు ఎంతో కష్టపడి అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని పేదరికాన్ని జయించి పిల్లలను కష్టపడి పెంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దారు. ఆమె ఇన్ని రోజులు బతకడానికి మిత ఆహారమే కారణమని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతి పట్ల మండల వైస్ ఎంపీపీ మాడుగుల ఏఁజ, సర్పంచ్ రొంటాల ప్రభాకర్ సంతాపం వ్యక్తం చేశారు.

# అక్రమ మట్టి దందా

## అదుపులోకి తీసుకున్న ఎస్.ఐ. ప్రవీణ్ కుమార్

**భీమదేవరపల్లి అక్టోబర్ 28 (ప్రజామంటలు):** మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో గుట్టను కొంతమంది అక్రమార్కులు ఆక్రమించుకొని, మట్టిని తవ్వి



ట్రాక్టర్లలో తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందడంతో ములకనూరు ఎస్సై ప్రవీణ్ కుమార్ తన సిబ్బంది కుమార్, సంపత్ లతో గుట్ట దగ్గరికి వెళ్లారు. అక్కడ జెసిబితో మట్టిని తవ్వి ట్రాక్టర్లలో తరలిస్తుండగా వాటిని పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా, అక్రమంగా మట్టిని తరలించినట్లు విచారణలో తేలిందని ఎస్ఐ అన్నారు. విచారణలో జెసిబి డ్రైవర్, ట్రాక్టర్ డ్రైవర్లను అడగగా, జెసిబి కనెబోయిన మోహన్, ట్రాక్టర్లు నడిపిన డ్రైవర్లు బానోతు తిరుపతి, శివరాత్రి అజయ్, కడారి అరుణ్, శివరాత్రి రామ్ కుమార్ అని తెలిపారు. జెసిబిని, ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్కు తరలించి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.



జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామంలో వైయస్ షర్మిల పాదయాత్ర

# గ్రామీణ ఉపాధి హామీ పని 200 రోజులు కల్పించాలి

**జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో ప్రతికూలికి 200 రోజులు పని దినాలు కల్పించాలని జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వేదునూరి వెంకటరాజ్యం అన్నారు. జనగామలో



జరిగిన సంఘం రెండవ మహాసభ సాంబరాజు దుర్గాప్రసాద్ అధ్యక్షతలో జరిగిన మహాసభలో వారు మాట్లాడుతూ పాలకుల విధానాల వలన పేదల జీవన పరిస్థితులు రోజు రోజుకు అధ్వానంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఏడాది పొడవునా చేయడానికి పని దొరకడం లేదని పని దొరికిన రోజుల్లో కూడా ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం అమలు కావడం లేదని వారు అన్నారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పొత్కనూరి ఉపేందర్, బండ సత్తయ్య, బెజ్జరబోయిన మల్లేష్, దండు శ్రీనివాస్, తేజావత్ వస్త్రం, ఎదు రాములు, గుండె ఎల్లయ్య, బోల శ్రీరాములు, యాసారపు స్వామి, కలకుంట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి శ్రేణులు

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 28 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షులు బట్టు జకరయ్య ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం లోని ఇందిరా గాంధీ కూడలి వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన బిజెపి కార్యకర్తలు. ఈ సందర్భంగా బట్టు జకరయ్య



మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం నీతి నిజాయితీ ఆదర్శవంతముగా పరిపాలిస్తుంటే. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిన్న నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలుకి సంబంధించి ప్రగతిభవన్ కేంద్రంగా డ్రామాకు తెరలేపిన కెసిఆర్. భారతీయ జనతా పార్టీని బదనం చేయడాని నిరసిస్తూ కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. కేసీఆర్ కేటీఆర్ మీకు దమ్ముంటే ఇది డ్రామా కాదు ఇది నిజం అని నిరూపించుకోవాలని మీరు ఎన్ని డ్రామాలు చూపించిన, మీరు చూపెట్టిన ఎమ్మెల్యేలను నెత్తిమీద రూపాయి పెట్టి అమ్మకానికి పెట్టిన, ఎవరు అర్ధ రూపాయికి కూడా కొనుగోలు చేసే పరిస్థితి ఉండదని మునుగోడు ఉపఎన్నికల్లో ఓడిపోతున్నామని భయంతో బిజెపి నీ బదనం చేయాలని మీకు సంబంధించిన కొంతమంది వ్యక్తులను తీసుకువచ్చి వాళ్లు ఢిల్లీ కేంద్రంగా వచ్చారని అసత్యం చెప్పి, వచ్చినవాళ్లు బిజెపి వారు పంపారు అని ప్రచారం చేయడం సిగ్గుచేటు, నీకు దమ్ముంటే మా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండి సంజయ్ గారు యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా ప్రమాణం చేయమని సవాల్ విసిరితే ఇంతవరకు స్పందించని నువ్వు, అదేవిధంగా ప్రగతి భవన్ లో గత నాలుగు రోజుల సీసీ ఫుటేజ్ లను మరియు అక్కడ దొరికిన ఎమ్మెల్యేల కాల్ రికార్డులను బయటపెట్టాలని, అవసరమైతే సిట్టింగ్ జడ్జీలతో న్యాయ విచారణ చేపించాలని మా నాయకుడు డిమాండ్ చేయడం జరిగింది, దానికి సిద్ధమై నువ్వు వెంటనే సవాల్ స్వీకరించాలని, ఈ సందర్భంగా నీకు హెచ్చరిస్తూ, బిడ్డ కేసీఆర్ నీ పతనం ప్రారంభమైంది,నీ కొడుకు ముఖ్యమంత్రి చేయలేకపోతున్నానే బాధతో నీవు ఇలా ప్రవర్తిస్తున్నావని, నీకు నీ పార్టీ ఎమ్మెల్యేలకు ఇక మనుగడ లేదు, నీవు నీ కుటుంబము ఎన్ని కుట్రలు పన్నిన ఎన్ని డ్రామాలు వేసిన మీరు జైలుకు వెళ్లక తప్పదు, నీ ప్రభుత్వం గద్దె దిగక తప్పదని ఈ సందర్భంగా తెలియజేస్తూ మీరు మీ ప్రభుత్వం పేదలను పట్టి పీడిస్తున్నారని, అందుకే మీ ప్రభుత్వానికి పేద మధ్యతరగతి ప్రజలు చమరగీతం పాడడానికి సిద్ధంగా ఉన్నారని, దానికి ఉదాహరణ ఈ మునుగోడు ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించి, సంబరాలకు సిద్ధమై ఉన్నారనే విషయాన్ని తెలియజేస్తూ వెంటనే రాష్ట్ర ప్రజలందరికీ మీరు నిన్న అసత్య ప్రచారం చేయుటకు డ్రామా తెర లేపిన విషయంపై కేసీఆర్ కేటీఆర్ రాష్ట్ర ప్రజలందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వై బాలు, ఉపాధ్యక్షులు ఉడుత రాజు, మండల కార్యదర్శులు చెరుకు రాజు, పసునూరి మారుతి. సవత్రి వేణు, మండల ఓబీసీ అధ్యక్షులు మాలేపు శ్రీను, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కిషన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బైన మహేష్, బైన మల్లేష్, పొట్టి మల్లేష్, ముద్దం నరేష్, అంగల నవీన్, బస సాయికుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రాంభించాలని రైతు సంఘం ధర్నా

**జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** జనగామ మండలంలోని అన్ని గ్రామాలలో తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవాలని కనీసం మద్దతు ధర 3000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం జనగామ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ రవీందర్ కి అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమం అనంతరం బోడ రాములు అధ్యక్షతన జరిగిన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ మాట్లాడుతుకేంద్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్ కు రూ.2040 లు రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కాదని చెప్పారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం క్వింటాల్ ధాన్యానికి రూ. 3వేలు ప్రకటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా కేరళ ప్రభుత్వం రూ. 800 ప్రకటించి క్వింటాల్ ధాన్యాన్ని రూ.2850 లకు కొనుగోలు చేస్తోందన్నారు. కేరళ తరహాలో రాష్ట్రంలో ధాన్యం సేకరణ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే వానాకాలం వరి ధాన్యం చేతికొచ్చింది. వరి కోతకు మిషిన్లు గంటకు 2800 తీసుకుంటున్నారు. కోత మిషన్ల రేట్లు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాము. కోత మిషన్లు అందుబాటులో లేని చోట అధికార యంత్రాంగం అందుబాటులో ఉంచాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరచి, కొనుగోళ్ళను చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామవత్ మిట్యా నాయక్, సీనియర్ నాయకులు గురజాల లక్ష్మీ నరసింహ రెడ్డి, మండల నాయకులు దండబోయిన సికిందర్, కన్నెబోయిన




బాలరాజు, యం. రామచిక్కం, కే. జగన్, ఏ. సత్తయ్య, బి. సారయ్య, బాల్న వెంకటరాజు, దండు అశోక్, మిద్దెపాకు పరశురాములు, గుగులోతు రాజు, భూక్య విజయ్, కాంత్ రామావత్ శంకర్ కోయల్ కార్ శివ, కోయల్ కార్ సాయి ప్రకాష్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చౌరస్తాలో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

- కేసీఆర్ ది పెద్ద హైడ్రామా

**నర్మెట్ట అక్టోబరు 28 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నర్మెట్ట మండల అధ్యక్షులు ధారావత్ రాజూ నాయక్ ఆధ్వర్యంలో నర్మెట్ట చౌరస్తాలో కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం చేసిన. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ.... ఎమ్మెల్యేల కొనుగోలు కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు చిర్ర తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు శతెల్లి రాజు,జిర్ర కుమార్, యాదగిరి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్, యువమోర్చా మండల అధ్యక్షులు పోలురాజు, గిరిజన మోర్చామండల అధ్యక్షులు కొర్ర సాయినాథ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ హుస్సేన్,



విషయంలో పెద్ద హైడ్రామా చేయడం సిగ్గుచేటు అని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి కొంచమైనా సిగ్గుండాలి అని అన్నారు. కేసిఆర్ ఫామ్ హౌస్ నుండి ఒక సినిమా కథను అల్లిండు ఆ సినిమా అట్టర్ ఫ్లాప్ అయిందని ఎద్దేవా చేశారు. కేసిఆర్ మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోతున్నాడు అనే భయంతో ఇంతటి నీచమైన ఆలోచన తో బిజెపి పై బురదల్లే ప్రయత్నం చేశాడు అని అన్నారు. 100 కోట్లు డబ్బుల బ్యాగులు కారులో ఉన్నప్పుడు ఆ డబ్బులను ప్రజలకు ఎందుకు చూపించరూ. ఏసీబీ న్యాయమూర్తి ఏ లాంటి ఆధారాలు లేనందున కేసు కొట్టి వేయడం జరిగింది. మరి బిజెపి పై బురద జల్లిన టిఆర్ఎస్ నాయకులు తల ఎక్కడ పెట్టుకుంటారో వారి అజ్ఞతకే వదిలేస్తున్నామని కేసిఆర్ ప్రభుత్వం టిఆర్ఎస్ నాయకులు ఎన్ని డ్రామాలాడిన ఎన్ని కథలల్లినా మునుగోడులో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు. ఈ



బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీను, బైక్స్ రంజిత్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు రాజబోయిన శ్రీనివాస్, సురేష్, శ్రీకాంత్, శ్రీను బూత్ అధ్యక్షులు అంజి కిరణ్ రాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ మంత్రికి

# కల్లు గీత కార్మిక సంఘం మెమోరాండం

**జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇటీవల యాదగిరిగుట్టలో



జరిగిన మహాసభలో చేసిన 25 తీర్మానాల కాఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యం.వి. రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, భువనగిరి జిల్లా అధ్యక్షులు రాగీరి కృష్ణయ్య, నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండా వెంకన్న, చౌగానీ సీతారాములు, గౌరవ సలహాదారులు మాటూరి బాలరాజు గౌడ్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఎల్గూరి గోవిందు, బూడిద గోపి, ఎస్ రమేష్ గౌడ్, గౌని వెంకన్న, బాల్నే వెంకట మల్లయ్య, గాలి అంజయ్య, పామనుగుల్ల అచ్చాలు, బత్తుల లక్ష్మయ్య, మద్దెల రాజయ్య, బోడపట్ల సుదర్శన్, మక్తాల లింగస్వామి, ఉప్పల గోపాల్, ఉడుగుండ్ల రాములు, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# కథల పోటీల్లో బహుమతి

**మెదక్ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** రామాయంపేట మండల పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల రాయలాపూర్ విద్యార్థిని కె. రేవతి, (పదవతరగతి)




పెందోట బాల సాహిత్య పీఠంబి2022 సిద్దిపేట వారు నిర్వహించిన కథల పోటీల్లో ప్రోత్సాహక బహుమతి సాధించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా డిఈఓ చేతుల మీదుగా నగదు బహుమతి, సన్మానం, ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న భాషా ఉపాధ్యాయులు చంద్రకాంత్ గౌడ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్, గ్రామ సర్పంచ్, ఎంపిటిసి లు అభినందించారు.

## ట్రాక్టర్ ఢీ కొని రాఘవపట్నం వాసి


# బుర్ర శ్రీనివాస్ మృతి

**గొల్లపల్లి అక్టోబర్ 28 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన బుర్ర శ్రీనివాస్ (52) అనే వ్యక్తి శుక్రవారం తన మోటార్ సైకిల్ మీద గొల్లపల్లి గ్రామానికి డిజీల్ తేవడానికి వెళ్తుండగా మార్గమధ్యలో రాఘవపట్నం చెరువు కట్ట వద్దకు చేరుకునేసరికి అతని వెనుక నుండి వస్తున్న అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి బుర్ర శ్రీనివాస్ నడుపుతున్న మోటార్ సైకిల్ కు వెనుక నుండి ఢీకొనగా బుర్ర శ్రీనివాస్ కు తీవ్రమైన గాయాలు అయ్యాయి. అదే విధంగా బుర్ర శ్రీనివాస్ వెనుక కూర్చున్న కొమురయ్యకు కూడా గాయాలయ్యాయి. వీరిద్దరిని వెంటనే చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరీక్షించి శ్రీనివాస్ అనే వ్యక్తి అప్పటికే మరణించినాడని తెలిపినారు. బుర్ర శ్రీనివాస్ భార్య బుర్ర జమున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు.



# ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు, యూఎస్ఏ మిత్రులు

**జగిత్యాల రూరల్ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన చిర్ర ప్రశాంత్ (26) గత కొద్ది రోజులుగా మెదడు సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నాడని అతని కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున అతనికి మెరుగైన చికిత్స నిమిత్తం మెగా యూత్ ఆధ్వర్యంలో లక్ష్మీపూర్ గ్రామం లోని ఇంటింటికి వెళ్లి ఆర్థిక సహాయం చేయాలని కోరగా ఇందుకు గ్రామంలోని



ప్రతి ఒక్కరు ఆర్థిక సహాయం తమకు తోచినంత అందించిచేందుకు ముందుకు వచ్చారు ప్రశాంత్ స్నేహితులు ఆన్లైన్ ద్వారా కూడా కొంత ఆర్థిక సహాయన్నీ అందించారు. అమెరికాలో ఉన్న లక్ష్మీపూర్ కు చెందిన మిత్రులు యల్లా తరుణ్ శ్రీ, పాల్ గోవర్ధన్, సంగీత్ సాగర్, మధుసూదన్, మహేష్ లు కూడా 28,700 ఆర్థిక సహాయం అందించారు. మొత్తం ఒక లక్ష రూపాయలు జమ చేసి ప్రశాంత్ తల్లిదండ్రులు ఆయన చిర్ర రాజయ్య లక్ష్మి లకు నగదు అందజేయడం జరిగింది. ఇందుకు సహకరించిన గ్రామ ప్రజలకు స్నేహితులకు యూఎస్ఏ మిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు ప్రశాంత్ కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాతర్ల శ్రీనివాస్ మంకాలి శంకర్ నక్క శ్రీనివాస్, చిర్ర వంశీ, నక్క చరణ్, శ్రీను, గంగాధర్, అవినాష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చెయ్యాలి

### ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో విద్యార్థుల ధర్నా

**జనగామ జిల్లా అక్టోబర్ 28 ( ప్రజామంటలు):** జనగామ జిల్లాలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్




కార్యాలయం ఎదుట ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో విద్యార్థుల ధర్నా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో ఎ.ఒ కు జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్ లో చదువుకునే విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# ఏ.బి.వి.పి. నగర కార్యదర్శిగా మాడవేణి సునీల్

**కోరుట్ల టౌన్ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** శుక్రవారం నగర ఏ.బి.వి.పి. నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు విభాగ్ సంఘటన మంత్రి రాజు సాగర్ తెలిపారు. ఈ మేరకు పట్టణంలో విద్యార్థులతో శుక్రవారం సమావేశం




నిర్వహించారు. నూతన నగర కార్యదర్శిగా మాడవేని సునీల్, నగర ఉపాధ్యక్షులుగా ప్రణయ్, ఆదిత్య, శివకుమార్. నగర సంయుక్త కార్యదర్శులుగా సాయి చందు, శ్రవణ్, మానస. విద్యార్థిని విభాగం కన్వీనర్:- భావన, కో కన్వీనర్ రుచిష్య, స్టూడెంట్ ఫర్ దేవోలెప్మెంర్ కన్వీనర్ మహాదేవ్. స్టూడెంట్ ఫర్ సేవ ఇంచార్జి సంజీవ్. స్పోర్ట్స్ ఇంచార్జి అజయ్. సభ్యులుగా అజయ్, భారత్, మణిదీప్, సౌమిత్, నిఖిల్, మహేందర్, అక్షయ్ లను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి పరిషత్ స్థాపించిన నాటి నుండి అనేక విద్యారంగ సమస్యల పైన ఉద్యమాలు చేసిందని విద్యార్థి పరిషత్ విద్యారంగ సమస్యలు కాకుండా సామాజిక సమస్యల పైన ఉద్యమాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం, విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులపై నివేదిక ఆధారంగా శాఖ పరమైన చర్యలు

### ఆస్పత్రి సూపరింటెండెంట్

**హన్మకొండ అక్టోబర్ 28 ( ప్రజామంటలు):** జిల్లాలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి లో మహిళా సిబ్బంది, మందు పార్టీ చేసుకున్న విషయం పై ఆస్పత్రి అధికారులు



స్పందించారు. వారం రోజుల క్రితం ఘటన జరిగిందని, విషయం తెలిసిన వెంటనే ఆరోగ్యశ్రీ, ఆరోగ్య మిత్రలో అవుట్ సోర్సింగ్ పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను హెచ్చరించినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు సూచన మేరకు విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. తదుపరి విచారణ అనంతరం నివేదికను ఆధారంగా శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. విజయలక్ష్మి తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎల్కతుర్తి సీఐ శ్రీనివాస్

**భీమదేవరపల్లి అక్టోబర్ 28 (ప్రజామంటలు):** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్కతుర్తి సీఐ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ములకనూరు పోలీస్టేషన్ పరిధిలో గల ముల్కనూర్ మోడల్ స్కూల్ లో జరిగిన అవగాహన సధస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, సైబర్ నేరాలు, రోడ్డు సేఫ్టీ, 4 జిల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో



ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఆన్లైన్ మోసాలు, ఓటిపి, కోన్ బనేగ కరోడ్పతి, ఇన్సూరెన్స్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు సేఫ్టీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, అతి వేగంగా వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు మత్తు పానీయాలు సేవించరాదని, సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. గుట్కా, గంజాయి, గుడుంబా, గ్యాంబ్లింగ్ లకు బానిస కాకుండా నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందంతో పాటు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఎస్.ఐ. రమణ మృతిపై అనుమానాలున్నాయి

- ఆత్మహత్యకు పాల్పడేంత పిరికివాడు కాదు
- పూర్తిస్థాయి విచారణకు కుటుంబ సభ్యుల డిమాండ్
- గాంధీ మార్చురీ వద్ద స్వల్ప ఉద్రిక్తత..
- పోస్టుమార్టం పూర్తి
- పోలీస్ అంబులెన్స్లో స్వస్థలానికి మృతదేహం

**సికింద్రాబాద్ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** బంజారాహిల్స్ ట్రాఫిక్ ఎస్.ఐ. రమణ ఆత్మహత్యకు పాల్పడేంత పిరికివాడు కాదని, ఈ ఘటనపై పలు అనుమానాలున్నాయని, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలు వెలుగులోకి తేవాలని కుటుంబ సభ్యులు గాంధీ మార్చురీకి తరలించారు. మృతుని కుటుంబ సభ్యులతోపాటు సన్నిహితులు, బంధువులు శుక్రవారం ఉదయం పెద్దసంఖ్యలో గాంధీ మార్చురీ వద్దకు చేరుకుని బోరున విలపించారు. రమణ ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని, మృతిపై అనుమానాలున్నాయని ఆరోపిస్తూ, ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆధారాలు చూపించిన తర్వాతే పోస్టుమార్టం చేయాలని అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. సికింద్రాబాద్ రైల్వేపోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, రమణతోపాటు శిక్షణ పొందిన బ్యాచ్మేట్ ఎస్.ఐ లు మృతుని కుటుంబసభ్యులతో మాట్లాడి సముదాయించారు. పోస్టుమార్టం నిర్వహిస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయని, మృతిపై అనుమానాలుంటే లిఖితపూర్వకంగా ఫిర్యాదు




సికింద్రాబాద్ గాంధీ మార్చురీ వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. పోలీస్ ఉన్నతాధికారులు సముదాయించి, పోస్టుమార్టం నిర్వహించి పోలీస్ అంబులెన్స్ లో మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. వివరాలు... శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం పట్టుపురం పంచాయితీ శివారి సోమనాథపురం గ్రామానికి చెందిన బొడ్డపు రమణ (26) బంజారాహిల్స్ ట్రాఫిక్ ఠాణాలో ప్రొబేషనరీ ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్నాడు. మౌలాలీ రైల్వేస్టేషన్ సమీపంలోని సీ క్యాబిన్ వద్ద రైలు పట్టాల ప్రక్కన విగతజీవిగా పడున్న రమణ మృతదేహాన్ని ఈనెల 27వ తేది ఉదయం రైల్వే పోలీసులు గుర్తించి, మృతదేహాన్ని చేయాలని నచ్చజెప్పారు. పోస్టుమార్టం నిర్వహించి, పోలీస్ అంబులెన్స్లో మృతదేహాన్ని స్వస్థలానికి తరలించారు. పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరుతు మృతుని తల్లితండ్రులు అప్పలస్వామి, సరస్వతమ్మలు సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు, స్థానిక పోలీస్ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మారుమూల గ్రామంలో ఎవరు చదువుకోని కుటుంబంలో కష్టపడి చదవి, చక్కటి ర్యాంకుతో హైదరాబాద్ సిటీలో ఎస్.ఐ ఉద్యోగం సంపాదించిన కొద్దికాలంలోనే రమణ జీవితం అర్ధాంతరంగా ముగియడం పట్ల కుటుంబసభ్యులు,స్నేహితులు, బ్యాచ్ మెట్స్ విషాదంలో మునిగిపోయారు.

# పరిశ్రమలు నెలకొల్పుకునే ఔత్సాహికులకు సహకరిస్తాం

**జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** పరిశ్రమలు నెలకొల్పుకుని ఔత్సాహికులు ఉపాధి పొందేందుకు ఆసక్తితో ముందుకు రావాలని ఖాదీ గ్రామీణ పరిశ్రమ మండల చైర్మన్ మహమ్మద్ యూసుఫ్ జాహీద్ కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర కాది విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన ద్వారా ఉపాధి పై అవగాహన కార్యక్రమాన్ని ఖాదీ గ్రామీణ పరిశ్రమ మండల చైర్మన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ%ొా%. ప్రధానమంత్రి ఉపాధి కల్పన ద్వారా అవగాహన ఉన్న రంగాలను ఎంచుకొని శిక్షణ పొందాలన్నారు మార్కెట్ డిమాండ్ ఉన్న ఉత్పత్తులను చేపట్టి పరిశ్రమలను నెలకొల్పు కోవాలన్నారు. ఔత్సాహికుల పక్షాన ఖాది గ్రామీణ పరిశ్రమ మండలి నిలుస్తుందని పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధికై చిన్న తరహా పరిశ్రమలను చేపట్టవలసిన ఆవశ్యకత ఉందన్నారు. సమాజంలో నిత్యం అవసరం ఉండే ఎన్నో పరిశ్రమలు ఉన్నాయని వాటిని చేపట్టడం వలన ఆర్థికంగా బలోపేతం అవుతామన్నారు. జిల్లా పరిశ్రమల అధికారి రమేష్ మాట్లాడుతూ.... 1 లక్ష నుండి 20 లక్షల వరకు పెట్టుబడి పెట్టే పరిశ్రమలు అనేకం ఉన్నాయని అన్నారు. ప్రజల అవసరాలు గుర్తించి డిమాండ్ ఉన్న పరిశ్రమలను చేపడితే రాణించే అవకాశం ఉందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ అధికారి వెంకన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పాడిపరిశ్రమకు మించింది మరొకటి లేదన్నారు. ప్రభుత్వం మహిళలకు గేదెల పంపిణీ చేస్తున్నదని పాల కేంద్రాలు ఒక చిల్లింగ్ సెంటర్స్ అవసరం ఉన్నాయని వాటిని చేపట్టి అభివృద్ధి చెందాలన్నారు. కూరగాయల వ్యాపారం కూడా మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. కోళ్ల ఫారాలు చేపల పెంపకం వంటివి చేపడితే అధిక లాభాలు ఉంటాయన్నారు. బీసీ కార్పొరేషన్ అధికారి రవీందర్ మాట్లాడుతూ.... పరిశ్రమల స్థాపన పై నిరుద్యోగ యువత శిక్షణ పొందిన తర్వాతనే నెలకొల్పు కోవాలన్నారు. ఏ పరిశ్రమ చేపట్టినా శిక్షణ అవగాహన ప్రధానమన్నారు. తమ శాఖ ద్వారా 250 మంది లబ్ధిదారులకు 50 వేల రుణాలు గల పలు యూనిట్లు మంజూరు చేసినట్లు తెలియజేశారు. దేవరప్పులకు చెందిన షేక్ సలీం తన అనుభవాన్ని నిరుద్యోగ యువతకు బోధిస్తూ... తాను జీవనోపాధి కొరకు 23 సంవత్సరాలుగా సౌదీ అరేబియాలో ఉన్నానని, డబ్బు సంపాదన అనంతరం తన స్వగ్రామం దేవరుప్పులకు తిరిగి వచ్చానన్నారు. రెండున్నర సంవత్సరాలుగా కొర్ర మేను చేపల పెంపకం చేపడుతూ జీవనోపాధి పొందుతున్నానని, దానితోపాటు ముత్యాల సాగు చేపట్టడం జరిగిందన్నారు. సముద్ర గర్భంలో దొరికే విలువైన ముత్యాలు దేవరుప్పల లో పరిశ్రమగా మలచుకున్నానని తెలియచెప్పారు. ఆసక్తి ఉంటే ఏ రంగంలోనైనా రాణించగలమని ఆశాభావంతో ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఖాది గ్రామీణ పరిశ్రమ మండలి జాయింట్ సీఈవో సత్యనారాయణ గ్రామీణాభివృద్ధి అధికారి రామ్ రెడ్డి రీజనల్ అధికారి అశోక్, ఎల్ డి ఎం. శ్రీధర్ హైదరాబాద్ కు చెందిన కె.వి.ఐ.సి. ఉద్యోగి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ప్రభావంతో ఉప ఎన్నికలు కోరుకుంటున్న ప్రజలు

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న పాలకవర్గాలు
- టిఆర్ఎస్, బిజెపి విధానాలు ఒకటే
- సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా

**జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** మునుగోడు ఉప ఎన్నిక ప్రభావం రాష్ట్ర ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని, తమ నియోజకవర్గాల్లోనూ ఉప ఎన్నిక వస్తే బాగుండేది అనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడుతుందని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రంలో ఆయన ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మాన్యపు బుజెందర్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రజలు కోరుకుంటే వచ్చింది కాదని, రాజగోపాల్ రెడ్డి స్వప్రయోజనాల కోసం బిజెపి అధికార దాహంతో తీసుకువచ్చిన ఉప ఎన్నిక అని తెలిపారు. కేంద్రంలో అధికారంలో బిజెపి , రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ పచ్చి అవకాశవాదంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో ఆ రెండు పార్టీలు తోడు దొంగల్లా వ్యవహరిస్తున్నారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీని, మతతత్వాన్ని ఓడించాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కులాల పేరుతో మతాల పేరుతో తెలంగాణ ప్రజల్లో చీలిక



తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ కుట్ర రాజకీయాలను ప్రజలు గమనించాలని కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వం కలిగిన తెలంగాణ ప్రజలు, చైతన్యవంతమైన ప్రజానీకం ప్రత్యామ్నాయ రాజకీయాలను బలపరచాలని, వామపక్ష ప్రజాతంత్ర, లౌకిక శక్తులను బలోపేతం చేయాలని కోరారు.

# రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ మున్సిపల్ కౌన్సిల్ ఫోరం ఆధ్వర్యంలో తీర్మానం

**జగిత్యాల అక్టోబర్ 28 (ప్రజామంటలు):** రాష్ట్ర వ్యాప్తంగా, కార్పొరేటర్ కౌన్సిలర్లకు, రూ. 5000 రూపాయల పింఛను మరియు హెల్త్ కార్డు, కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించాలని శుక్రవారం జరిగిన జగిత్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని, ఇచ్చిన పిలుపుమేరకు, మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జగిత్యాల జిల్లా చైర్మన్ పంబాల రాంకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్ల జగదీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జున్ ల విజ్ఞప్తి మేరకు శుక్రవారం జగిత్యాల మున్సిపల్ సమావేశంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో చైర్పర్సన్ భోగ శ్రావణి సమక్షంలో కౌన్సిల్ సభ్యులందరూ కార్పొరేటర్లకు 5,000 రూపాయలు పింఛన్ ఇవ్వాలని, మరియు హెల్త్ కార్డు తో పాటు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించాలని కోరుతూ సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించినందుకు గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, గౌరవ కౌన్సిల్ సభ్యుల అందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వానికి ఉపఎన్నికలు, మద్యం అమ్మకాల మీదున్న శ్రద్ధ

### విద్యార్థుల మీద లేదు

**జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని కస్తూర్బా సంక్షేమ హాస్టల్లో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటన, తెలంగాణలోని సంక్షేమ హాస్టల్లో తరచూ జరుగుతున్న ఫుడ్ పాయిజన్ పై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఎబివిపి జనగామ శాఖ కెసిఆర్




దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ ఉల్లెంగుల రాజు మాట్లాడుతూ దేవురుప్పుల మండలం లో కస్తూర్బా గాంధీ హాస్టల్లో బల్లి పడ్డ అన్నం తినడం కారణంగా 15 విద్యార్థులకు అస్వస్థత గురికావడం జరిగిందని, ఇలాంటి ఘటనలు తరచూ సంక్షేమ హాస్టల్లో జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ పై విచారణ ఎందుకు జరిపించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేద విద్యార్థులు చదువుకుంటున్న విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేక నాణ్యమైన భోజనం లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉపఎన్నికల ఎలక్షన్ లో వందల కోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కోసం ఒక రూపాయి కూడా ఎందుకు ఇంత వరకు ఖర్చు చేయలేదని అరోపించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ చింతకింది సంతోష్, పగిడిపల్లి కార్తిక్, రమేష్, ఉమేష్, నరేశ్, కార్తిక్, సంతోష్, కరుణాకర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నన్నపనేని బే షరతుగా క్షమాపణలు చెప్పాలి

### పద్మశాలి సేవా సంఘ మండల ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య డిమాండ్

**గొల్లపల్లి అక్టోబర్ 28 (ప్రజామంటలు):** మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మగ్గంపై కాలు పెట్టి పద్మశాలీల మనోభావాలు దెబ్బ తినేలా వ్యవహరించిన ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ క్షమాపణలు చెప్పాలని పద్మశాలి సేవా సంఘం మండల ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం గొల్లపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.... ఒక బాధ్యత గల పదవిలో ఉంటూ ఒక వర్గానికి దైవ సమానమైన మర మగ్గంపై కాలు పెట్టి అవమానించడం ఎమ్మెల్యే అహంకార పూరిత స్వభావానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మగ్గంపై కాలు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఎమ్మెల్యే బహిరంగంగా బేషరతుగా పద్మశాలిలకు క్షమాపణలు చెప్పాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.



# తిరుపతిలో కార్తీక దీపోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు : టీటీడీ ఈవో

తిరుపతిలో కార్తీక దీపోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలోని కార్యాలయంలో శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ కార్తీక దీపోత్సవాల్లో



ఏవైనా చిన్నపాటి లోటుపాట్లు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్తీక దీపోత్సవాలు నిర్వహించే మైదానాలను ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించి అవసరమైన పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. దీపోత్సవాల నిర్వహణకు వెళ్లే అధికారులు, సిబ్బందికి తగిన వసతి, ఆహారం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల జిల్లా యాగంటిలో నవంబరు 7న, విశాఖపట్నంలో నవంబరు 14న శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఈవో పేర్కొన్నారు. ఈ సమావేశంలో జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్ కుమార్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఇలు జగదీశ్వర్రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్వీ వేద వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధేశ్యామ్, డీపీపీ ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, ఎస్వీ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ పాల్గొన్నారు.

# నవంబర్ 1 నుంచి తిరుపతిలో టైమ్స్లాట్ సర్వదర్శనం టోకెన్లు

తిరుమలలోని శ్రీవారిని దర్శించుకునేందుకు నవంబర్ 1 నుంచి టైమ్స్లాట్ సర్వదర్శనం టోకెన్లు జారీ చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు.



టోకెన్లు తిరుపతిలో అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. డిసెంబర్ 1 నుంచి బ్రేక్ దర్శన సమయాల్లో మార్పులు చేస్తున్నామని వివరించారు. ఉదయం 8.30 నుంచి బ్రేక్దర్శనాలు ప్రారంభమవుతాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు తిరుమలలోని టీటీడీ ఉద్యోగులకు ఇ-బైక్లు అందజేస్తామని అన్నారు.

# బాలయ్యకు అచ్చొచ్చిన తేదీన అమిగోస్ విడుదల

కళ్యాణ్ రామ్ ఈ ఏడాది 'బింబిసార' మూవీతో కల్యాణ్ రామ్ సూపర్ హిట్ అందుకొని మళ్లీ ఫామ్ లోకి వచ్చాడు. కొత్త కథనంతో వచ్చిన 'బింబిసార' ప్రేక్షకులకు ఎంతగానో కనెక్ట్ అయింది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీ సీక్వెల్ కూడా త్వరలో పట్టాలెక్కనుంది. కళ్యాణ్ రామ్ చేతిలో ప్రస్తుతం రెండు సినిమాలున్నాయి. ఇందులో ఒక సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. గత ఏడాది ఫిబ్రవరిలో ఈ సినిమా సెట్స్ పైకి వెళ్ళింది. ఈ మూవీలో కల్యాణ్ రామ్ ట్రిపుల్ రోల్ చేయనున్నారని టాక్. ఈ సినిమాకు 'అమిగోస్' అనే టైటిల్ ఖరారైంది. రాజేంద్ర దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'అమిగోస్' షూటింగ్ ఇటీవలే పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాను డిసెంబర్ 2న విడుదల చేయాలని మైత్రీ మూవీ మేకర్స్ భావిస్తోంది. గత ఏడాది డిసెంబర్ 2న బాలకృష్ణ నటించిన 'అఖండ' విడుదలై బ్లాక్ బస్టర్ అయింది. బాలయ్యకు అచ్చొచ్చిన ఈ తేదీన కల్యాణ రామ్ 'అమిగోస్'ను కూడా విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు. రిలీజు డేట్ పైనే త్వరలోనే క్లారిటీ రానుంది. ఇక 'బింబిసార'తో మంచి ఫామ్ ఉన్న కల్యాణ్ రామ్ కు 'అమిగోస్' ఎలాంటి ఫలితం ఇస్తుందో అన్న ఆసక్తి నెలకొంది. మరోవైపు కళ్యాణ్ రామ్ 20వ సినిమాగా 'డెవిల్' సినిమాను చేస్తున్నాడు. ఈ సినిమాకు నవీన్ మేడారం దర్శకత్వం వహిస్తున్నాడు. బ్రిటిష్ కాలం నాటి కథాంశంతో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని ఫిల్మ్ నగర్ లో టాక్ వినిపిస్తోంది.





# ట్రావెలింగ్ నేపథ్యంగా లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్ మూవీ

టాలీవుడ్ యంగ్ హీరో సంతోష్ శోభన్, మేర్లపాక గాంధీ డైరెక్షన్‌లో చేస్తున్న చిత్రం లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్. జాతి రత్నాలు ఫేం ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. ఫన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ సినిమా ట్రైలర్ మూవీ లవర్స్‌ను ఆకట్టుకుంటూ ముందుకెళ్తోంది. నవంబర్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్ లో భాగంగా మీడియాతో చిట్ చాట్ చేశాడు మేర్లపాక గాంధీ. ఉల్లాసకరమైన వినోదాన్ని అందించేలా సినిమా ఉంటుందని అంటున్నాడు మేర్లపాక. సినిమా కోర్ పాయింట్ ఏంటో చెప్పని ఈ డైరెక్టర్.. ఈ సినిమా రావడానికి స్ఫూర్తి ఏంటో వెల్లడించాడు. లాక్‌డౌన్ టైంలో యూట్యూబ్‌లో చాలా వీడియోలు చూసేవాడిని. వాటిలో కొన్ని ట్రావెల్ వీడియోలు నాకు ఆసక్తికరంగా అనిపించాయి. నాకు ట్రావెలింగ్ సినిమాలంటే ముందు నుంచి చాలా ఇష్టం. నా భార్యకు ఓ యూట్యూబ్ ఛానెల్ ఉంది. అయితే ఆమె యూ ట్యూబ్ సబ్ స్క్రైబర్లు పెరుగకపోవడంతో చాలా బాధపడేది. అదే లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్ సినిమా కథకు స్ఫూర్తి అన్నాడు. ఇటీవలే రిలీజైన వాల్తేరు వీరయ్య టైటిల్ టీజర్‌లో మెగాస్టార్ చిరంజీవి వీడియో చివరలో లైక్ చేయండి / సబ్‌స్క్రైబ్ చేయండి అని అంటారు. చిరంజీవి చెప్పిన ఆ డైలాగ్ మా సినిమాకు చాలా సాయం అవుతుంది. ఈ క్లిప్‌ను మేము లైక్ షేర్ / సబ్‌స్క్రైబ్ సినిమా ప్రమోషన్ల కోసం వాడుకోవాలనుకుంటున్నట్టు చెప్పాడు. చిత్రంలో సంతోష్ శోభన్ ట్రావెల్ వ్లోగర్ గా నటిస్తున్నాడు. బ్రహ్మాజీ, సుదర్శన్, సప్తగిరి, మైమ్ గోపి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నిహారికా ఎంటర్‌టైన్ మెంట్-ఆముక్త క్రియేషన్స్ బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కుతున్నది.



# బ్లాక్ అండ్ వైట్ టీజర్ విడుదల

కుమారి 21ఎఫ్ ఫేం హెబ్బా పటేల్ లీడ్ రోల్ లో నటిస్తోన్న చిత్రం బ్లాక్ అండ్ వైట్ ఎన్ఎల్‌వీ సూర్య ప్రకాశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ టీజర్‌ను ప్రముఖ సినీ రచయిత విజయేంద్రప్రసాద్ లాంఛ్ చేశారు. నో కమిట్‌మెంట్, నో కంట్రోల్, నో రెస్ట్రిక్షన్స్ అని హెబ్బా వాయిస్ ఓవర్‌తో సాగుతున్న డైలాగ్స్ తో షురూ అయింది టీజర్. సిగరెట్ తాగుతున్న హెబ్బా పటేల్ తన చేతి వేలుకి రక్తం చూసి షాకవుతుంది. ఆ తర్వాత మీ స్వేచ్ఛను వేడుక చేసుకోండి..అంటోంది. టీజర్ మధ్యలో రెండు షేడ్స్ ఉన్న లుక్‌లో కనిపిస్తోంది హెబ్బా పటేల్. హీరోహీరోయిన్ల రొమాంటిక్ ట్రాక్ మధ్య ఏదో సస్పెన్స్ ఎలిమెంట్ ఉన్నట్టు హింట్ ఇచ్చాడు డైరెక్టర్. ఇంతకీ హీరోహీరోయిన్ల మధ్య ఏం జరిగింది..? అనే విషయాన్ని సస్పెన్స్ లో పెడుతూ సాగుతున్న టీజర్ ఇంట్రెస్టింగ్‌గా ఉండి.. ఆసక్తిని పెంచుతోంది. మేఘనా రెడ్డి సమర్పణలో ఎస్ఆర్ ఆర్ట్స్/ఏయూ, ఐ స్టూడియోస్ సంయుక్త భాగస్వామ్యంలో పద్మనాభరెడ్డి, సందీప్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ ఏడాది ఓదెల రైల్వే స్టేషన్ సినిమాలో డీగ్లామరైజ్‌డ్ పాత్రలో నటించి.. అందరినీ మెప్పించింది హెబ్బాపటేల్. మొదట గ్లామరస్ పాత్రల్లో మెరిసిన ఈ భామ నటనకు ఆస్కారమున్న కథలను ఎంపిక చేసుకుంటూ ముందుకెళ్తుంది.



# పాజిటివ్ రెస్పాన్స్‌తో వెలుతున్న సర్దార్

పీఎస్ మిత్రన్, కార్తీ కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం సర్దార్ స్పై థ్రిల్లర్‌గా జోనర్‌లో తెరకెక్కిన ఈ మూవీ అక్టోబర్ 21న తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో విడుదలైంది. విడుదలైన అన్ని భాషల్లో మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతూ నిర్మాతలకు కలెక్షన్ల పంట పండిస్తోంది. కాగా మరో ఆసక్తికర వార్త నెట్టింట్లో హల్ చల్ చేస్తోంది. రెండో వారంలో కూడా సక్సెస్ ఫుల్ స్క్రీనింగ్ అవుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ప్రస్తుతం సర్దార్ థియేటర్ల సంఖ్య 380 నుంచి 500 కు పెంచినట్టు ట్రేడ్ సర్కిల్ సమాచారం. మొదటి రోజు నుంచి పాజిటివ్ టాక్, ప్రమోషన్స్ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శించబడటంలో కీలక పాత్ర పోషించినట్టు ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రంలో రాశీఖన్నా, రజిష్ విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటించారు. సీనియర్ నటి లైలా కీ రోల్ పోషించింది. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ అందించాడు. తెలుగులో ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున విడుదల చేశారు. డైరెక్టర్ పీఎస్ మిత్రన్ టీం ఇప్పటికే సర్దార్ 2 చిత్రంపై అధికారిక అప్‌డేట్ కూడా ఇచ్చేసింది. ఒకసారి స్పై అయితే, ఎప్పుడూ స్పై.. మిషన్ కంబోడియా త్వరలో మొదలవుతుంది.. అంటూ మేకర్స్ సర్దార్ 2 అనౌన్స్ మెంట్ వీడియోను షేర్ చేయగా.. నెట్టింట్లో వైరల్ అవుతోంది.



# ఓటీటీలో చేరిన పొన్నియన్ సెల్వమ్

మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్టు పొన్నియన్ సెల్వన్. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో రెండు భాగాలుగా తెరకెక్కిన ఈ చిత్రం.. తొలి భాగం పొన్నియన్ సెల్వన్ -1 సెప్టెంబర్ 30న ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ చిత్రం తాజాగా ఓటీటీలో అందుబాటులోకి వచ్చింది. అమెజాన్ ప్రైమ్ వీడియోస్‌లో ఈ మూవీ ప్రస్తుతం అద్దెకు మాత్రమే అందుబాటులో ఉంది. చూడాలనుకునేవారు రూ.199 పెట్టి ఈ సినిమాను చూడొచ్చు. అయితే, నవంబర్ 4 నుంచి ప్రైమ్ సబ్‌స్క్రైబర్లు అందరూ ఈ సినిమాను చూడొచ్చని ఓటీటీ ప్లాట్‌ఫామ్ పేర్కొంది. పొన్నియన్ సెల్వన్-1లో విక్రమ్, శరత్‌కుమార్, ప్రకాశ్ రాజ్, పార్థిబన్, ఐశ్వర్యా రాయ్, కార్తీ, జయం రవి, అరవింద్ స్వామి, త్రిష, జయరామ్, విక్రమ్ ప్రభు, శోభితా ధూళిపాళ ముఖ్య పాత్రలు పోషించారు. విక్రమ్ ఈ చిత్రంలో చోళ చక్రవర్తి ఆదిత్య కరికాలన్ పాత్రలో కనిపించారు.



# మమ్ముట్టి సినిమాలో జ్యోతిక

ఠాగూర్, మాస్, షాక్, విక్రమార్కుడు సినిమాలతో తెలుగులో మంచి పాపులారిటీ సంపాదించుకుంది బాంబే భామ జ్యోతిక . స్టార్ హీరో సూర్యను పెళ్లి చేసుకున్న తర్వాత కోలీవుడ్‌లో సెటిలైపోయింది. ఈ నటి ప్రస్తుతం మలయాళంలో కొత్త సినిమా కాథళ్‌లో నటిస్తోంది. మలయాళ స్టార్ యాక్టర్ మమ్ముట్టి ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు. ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ఇప్పటికే మొదలు కాగా.. జ్యోతిక కూడా గురువారం సెట్స్‌లో జాయిన్ అయింది. ఈ షెడ్యూల్ కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. లొకేషన్‌లో మమ్ముట్టి, జ్యోతిక ప్రత్యక్షమైన వీడియో ఇపుడు నెట్టింట్లో హల్‌చల్ చేస్తోంది. సూర్య ఫ్యాన్స్ క్లబ్ మెంబర్స్ సినిమా లొకేషన్ ఫొటోలను ట్విటర్‌లో షేర్ చేస్తూ వైరల్ చేస్తున్నారు. ది గ్రేట్ ఇండియన్ కిచెన్ డైరెక్టర్ జోయ్ బేబీ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నాడు. ఆదర్శ్ సుకుమారన్-పాల్సన్ స్కారియా కథనందిస్తున్నారు. మమ్ముట్టి కంపనీ-వేఫేరర్ ఫిలిమ్స్ బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కుతున్న ఈ మూవీకి మాథ్యూస్ పులిక్కన్ మ్యూజిక్ డైరెక్టర్. జ్యోతిక 13 ఏండ్ల తర్వాత ఈ సినిమాతో మాలీవుడ్‌లోకి రీ ఎంట్రీ ఇస్తుండటం విశేషం. మమ్ముట్టి టాలీవుడ్ యువ హీరో అఖిల్ అక్కినేని నటిస్తోన్న ఏజెంట్‌లో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మమ్ముట్టి లుక్‌కు మంచి స్పందన వస్తోంది.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com